RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 70 శుక్రవారం 24 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## స్థానిక ఎన్నికల్లో
# ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం
- ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలున్నా స్థానిక ఎన్నికల్లో పోటీకి అర్హులే!
- పంచాయతీరాజ్ చట్టంలో కీలక సవరణ దిశగా రేవంత్ సర్కారు
- ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణకు ఆమోదం
- పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 21(3)ను పూర్తిగా తొలగించాలని కేబినెట్ స్పష్టం
- త్వరలో అమలులోకి రానున్న కొత్త విధానం
- స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఈ సవరణలు పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చే అవకాశం



స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలు ఉన్నవారు ఎన్నికల్లో పోటీకి అనర్హులు అనే నిబంధనను రద్దు చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు ఆమోదముద్ర వేశారు.ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ నిబంధన వల్ల ఇద్దరి కన్నా ఎక్కువ సంతానం ఉన్న అనేక మంది ఆశావహులు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతున్నారు. ఈ అంశాన్ని - మిగతా 2 లో

## హైదరాబాద్‌ను
## ముంచెత్తిన వాన




- స్తంభించిన జనజీవనం
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం
- రోడ్లన్నీ జలమయం
- కావడంతో ట్రాఫిక్ జామ్
- కూకట్‌పల్లి, అమీర్‌పేట్, జూబ్లీహిల్స్‌లో కుండపోత వాన
- మరో గంటలో మరిన్ని ప్రాంతాలకు వర్ష సూచన జారీ
- అవసరమైతేనే బయటకు రావాలని ప్రజలకు పోలీసుల సూచన

## పార్టీ ముఖ్య నేతలతో
# కేసీఆర్ భేటీ

- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భేటీ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చ
- హాజరైన హరీశ్‌రావు సహా పలువురు మాజీ మంత్రులు, ముఖ్య నేతలు
- ఉప ఎన్నికలో విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులందరినీ సమాయత్తం చేయాలని కేసీఆర్ సూచన



జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికను బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో పార్టీకి చెందిన కీలక నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ కీలక సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సునీతా లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి వంటి ముఖ్య నేతలతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు - మిగతా 2 లో

## మంత్రితో వివాదం, ఉద్యోగానికి రాజీనామా చేసిన తెలంగాణ ఐఏఎస్ అధికారి

- ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ
- మంత్రి జూపల్లి కృష్ణారావుతో లిక్కర్ హెూలోగ్రామ్ టెండర్లపై తీవ్ర విభేదాలు
- రిజ్వీ వీఆర్ఎస్‌ను తిరస్కరించాలంటూ సీఎస్‌కు మంత్రి జూపల్లి లేఖ
- మంత్రి అభ్యంతరాలను పట్టించుకోకుండా వీఆర్ఎస్‌ను ఆమోదించిన ప్రభుత్వం
- అధికారులను కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తోందంటూ బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణ
- రిజ్వీ స్థానంలో రెవెన్యూ కార్యదర్శిగా ఎం. రఘునందన్ రావుకు పూర్తి అదనపు బాధ్యతలు




## మోదీ నాయకత్వంలో ఒక్క ఏడాదిలోనే
# 200కి పైగా కీలక మైలురాళ్లు

- ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్
- చివరి దశకు గగన్‌యాన్ ప్రాజెక్ట్
- దాదాపు 85-90 పనులు పూర్తి అయ్యాయని వెల్లడి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం 2025లో అద్భుత పురోగతిని సాధించింది
- రూ. 400 కోట్లతో మూడో లాంఛ్ ప్యాడ్‌ను తమిళనాడులో నిర్మించేందుకు ఆమోదం పొందామని ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడి



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం 2025లో అద్భుత పురోగతిని సాధించిందని ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ అన్నారు. ఈ ఒక్క ఏడాదిలోనే ఏకంగా 200కిపైగా కీలక మైలురాళ్లను అధిగమించామని తెలిపారు. బెంగళూరులో ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ 2025 కర్టన్ రైజర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రూ. 400 కోట్లతో మూడో లాంఛ్ ప్యాడ్‌ను తమిళనాడులో నిర్మించేందుకు ఆమోదం పొందామని వెల్లడించారు. ప్రయోగాల - మిగతా 2 లో

## దోమలే లేని ఐస్‌లాండ్‌లో కనిపించిన దోమలు




- ఐస్‌లాండ్‌లో కనిపించిన 'కులిసెటా అనులాటా' జాతి దోమలు
- దోమలు లేని దేశంగా పేరున్న ఐస్‌లాండ్‌లో తొలిసారిగా దోమల గుర్తింపు
- రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల కారణంగానే ఈ మార్పు జరిగిందని అంచనా
- స్థానిక కీటకాల పరిశోధకుడు గుర్తించి అధికారులకు సమాచారం
- ప్రపంచంలో ఇకపై అంటార్కిటికాలో మాత్రమే దోమలు లేవని వెల్లడి

## పెట్టుబడులపై అబుదాబీలో చంద్రబాబు చర్చలు ఫలప్రదం


- అబుదాబీ ఛాంబర్, జీ-42, ఏడీఎన్ఓసీ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశాలు
- ఏపీలో త్వరలో పర్యటిస్తామని, పెట్టుబడులపై ఆలోచిస్తామని చెప్పిన ప్రతినిధులు
- ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" దశను దాటి "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" దిశగా వేగంగా సాగుతోందని తెలిపారు
- నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు రావాలని సీఎం చంద్రబాబు అబుదాబీ ప్రతినిధులను ఆహ్వానించారు



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యూఏఈ పర్యటనలో రెండో రోజున అబుదాబీలో పలు వ్యాపార, పారిశ్రామిక సమావేశాలలో పాల్గొన్నారు. రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు ఆకర్షించడం, పారిశ్రామిక సంబంధాలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది. అబుదాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీ, జీ-42 సీఈఓ మాన్సూర్ అల్ మాన్సూరీతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ, సాంకేతిక సహకారం, పెట్టుబడి అవకాశాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" దశను దాటి "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" దిశగా వేగంగా సాగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, పారదర్శకత, సాంకేతిక వినియోగం - మిగతా 2 లో

## వర్షాలపై
# ప్రభుత్వం హైఅలర్ట్

- ప్రజల రక్షణకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- తీవ్ర వర్షాలపై రాష్ట్రవ్యాప్తంగా అప్రమత్తంగా ఉన్న ప్రభుత్వ యంత్రాంగం
- ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశం
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు
- యూఏఈ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో సమీక్ష
- నెల్లూరు, ప్రకాశం, కడప సహా ఐదు జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం
- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశం



రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుబాయ్ పర్యటనలో ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని వర్షాల తీవ్రతపై క్షణక్షణం సమాచారం సేకరిస్తున్నారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతి జిల్లాల పరిస్థితిని సీఎస్, విపత్తు నిర్వహణ, ఆర్టీజీ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వర్షాల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సీఎం స్పష్టంగా ఆదేశించారు.

**విపత్తు నిర్వహణ బృందాలు సిద్ధం:** భారీ వర్షాలు, ఈదురు గాలులతో ప్రాణ నష్టం జరగకుండా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే పంపాలని సీఎం ఆదేశించారు.

- మిగతా 2 లో

## ఏపీ ఆరోగ్య విద్యలో కొత్త శకం

- టాస్మానియా వర్సిటీతో మంత్రి లోకేశ్ కీలక చర్చలు
- ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల అభివృద్ధికి టాస్మానియా వర్సిటీతో చర్చలు
- గ్రామీణ ఆరోగ్యం, తాగునీటిపై ఉమ్మడి పరిశోధనలకు ప్రతిపాదన
- ఏపీ విద్యార్థులకు ఆస్ట్రేలియాలో ప్లేస్‌మెంట్ కోసం ప్రత్యేక స్కిల్ ప్రోగ్రామ్స్
- విశాఖలో గ్లోబల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఋపా సంస్థకు లోకేశ్ ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన ఋపా యాజమాన్యం



ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ విద్యారంగాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఆస్ట్రేలియా పర్యటనలో కీలక అడుగులు వేశారు. మెల్‌బోర్న్‌లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియా ప్రతినిధులతో ఆయన సమావేశమై, రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై చర్చించారు. ఏపీలో నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది. టాస్మానియా యూనివర్సిటీని సందర్శించిన మంత్రి లోకేశ్ కు, యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (అకడమిక్) ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్, ఫార్మసీ విభాగ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, - మిగతా 2 లో

# సంపాదకీయం

## బిహార్ చిత్రాలు




అధికారంలోకి వస్తామన్న నమ్మకం లేకనే రాష్ట్రీయ జనతాదళ్ అధినేత తేజస్వి యాదవ్ అంత భారీస్థాయి ప్రభుత్వ ఉద్యోగాలకు హామీ ఇచ్చారని బీజేపీ నాయకులు అంటున్నారు. యువత ఆశలూ, ఆందోళనలు ఎన్నికల ఫలితాలను కచ్చితంగా ప్రభావితం చేస్తాయి కనుక, ఉద్యోగం, ఉపాధి గురించి ఎన్నికల వేళల్లో నాయకులు బోలెడన్ని హామీలు గుప్పించడం సహజమే. అయితే, తేజస్వి ప్రకటన సాధారణమైనది కాదు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20రోజుల్లోనే, రాష్ట్రంలోని ప్రతీ ఇంటికీ ఒక ప్రభుత్వోద్యోగం ఇస్తానని ప్రకటించాడు. ఒక్క గవర్నమెంట్ ఉద్యోగి కూడా లేని కుటుంబాలకు మాత్రమే ఈ హామీ వర్తిస్తుందని ఆయన పేరుకు ఓ మెలికపెట్టినప్పటికీ, మరో ఇరవైనెలల్లో రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగి లేని కుటుంబం ఒక్కటంటే ఒక్కటి కూడా ఉండబోదని ఆయన ప్రకటించాడు. బిహార్‌లో 2022%-%23 సర్వే ప్రకారం 2.76 కోట్ల కుటుంబాలు ఉన్నాయి. కేంద్రప్రభుత్వ ఉద్యోగస్తులతో కలిపి, మొత్తంగా రాష్ట్రంలో 20.5 లక్షలమంది ప్రభుత్వోద్యోగులు ఉన్నారు. వీరంతా వేర్వేరు కుటుంబాలవారని లెక్కవేసుకున్నా, రేపు తేజస్వి అధికారంలోకి రాగానే ఇంకా 2.55కోట్ల కుటుంబాలకు, అంటే ఇప్పుడున్నదానికి పదమూడురెట్లు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంటుంది. బిహార్ ప్రభుత్వం ఇప్పటికే తన ఉద్యోగుల వేతనాలకు ఏటా యాభైఒక్కవేల కోట్లు ఖర్చుచేస్తున్నది కనుక, తేజస్వి ప్రతీ కుటుంబానికీ ఓ సర్కారీ కొలువు ఇచ్చి, జీతాలకు ఇకపై ఏటా ఆరున్నరలక్షలకోట్ల పైచిలుకు ఖర్చుచేయాల్సి ఉంటుంది. ఇంతా చేసి, బిహార్ బడ్జెట్ 3.16లక్షల కోట్లే. గత రెండేళ్ళలో రెండులక్షల ఉద్యోగాలు మాత్రమే ఇవ్వగలిగిన రాష్ట్రంలో తేజస్వి హామీ ఎంతమాత్రం ఆచరణ సాధ్యం కాదని నిరూపించడానికి ప్రయత్నిస్తున్నవారు ఇంకా ఏవేవో లెక్కలు విప్పుతున్నారు? కానీ, బిహార్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇటువంటి వాగ్దానాలు, విన్యాసాలు ఇంకా ఎన్నెన్నో చూడవలసి ఉంటుంది.రెండు విడతల్లో ఎన్నికలు జరగబోతున్న బిహార్‌లో మలిదశ నామినేషన్లు, పరిశీలనలు, తిరస్కారాలు మంగళవారం పూర్తయ్యాయి. దరఖాస్తుల ఉపసంహరణకు 48 గంటల గడువుమాత్రమే ఉన్నందున, తేలని తగవులు, పంచాయితీలతో అన్ని పార్టీలూ సతమతమవుతున్నాయి. కుటుంబపాలన, రాచరికపాలన అంటూ ప్రధాని నరేంద్రమోదీ సహా బీజేపీ పెద్దలంతా విపక్షాలను ఎగతాళి చేస్తుంటారు. విపక్షనేతలంతా ప్రజాస్వామ్య విలువల గురించి తెగ బాధపడిపోతూంటారు. కానీ, బిహార్‌లో వారూ వీరూ అని తేడాలేకుండా అన్ని పార్టీలూ పెద్దసంఖ్యలో కుటుంబీకులకే టిక్కెట్లు పంచాయి. ఈ విషయంలో కేంద్రమంత్రి, హిందుస్థానీ ఆవామీ మోర్చా అధినేత జితన్‌రామ్ మాంఝీ అగ్రస్థానంలో ఉన్నారట. సామాన్యుడిని అందలం ఎక్కిస్తానని, సాధారణ కార్యకర్తను మంత్రిని చేస్తానని ప్రతిజ్ఞలు చేసి, బిహార్ ఎన్నికల బరిలోకి దిగిన ప్రశాంత్ కిషోర్ సైతం రాజకీయకుటుంబాలనే నమ్ముకొని, వారసులకే టిక్కెట్లు పంచవలసి వచ్చిందట. పుత్రరత్నాలు, సతీమణులు, సన్నిహిత బంధువులతో బిహార్ ఎన్నికల క్షేత్రం కళకళలాడుతోంది.బిహార్ ఎన్నికల్లో 'మహాగఠ్బంధన్'లో భాగంగా తనకు సీట్లు కేటాయించకుండా, ఆర్జేడీ, కాంగ్రెస్ కుట్రపన్నాయనీ, ప్రతీకారంగా ఆరుస్థానాల్లో తాను ఒంటరిగా పోటీచేస్తానని ప్రకటించిన జార?ండ్ ముక్తి మోర్చా చివరకు బరిలో నుంచే తప్పుకుంది. ఇది కూడా, ఫ్రెండ్లీవార్‌లో భాగమేనన్న విశ్లేషణలను అటుంచితే, విపక్ష ఇండియా కూటమిలో లుకలుకలు, సీట్ల పంపకాల్లో విభేదాలు క్షేత్రస్థాయిలో ఏ విధమైన ప్రభావం చూపుతాయో తెలియదు. కూటమి ఐక్యతను పక్కనబెట్టి, ఆర్జేడీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు స్నేహపూర్వక పోటీలకు సిద్ధపడుతున్నాయి. అభ్యర్థుల జాబితాలను విడుదల చేయకుండా నేరుగా వారితో నామినేషన్లు వేయించడం వంటి విన్యాసాలకు ఆర్జేడీ పాల్పడింది. 'ఇండియా' కూటమిలో వైరాలు ఎన్డీయేకు ఉపకరించవచ్చునన్న విశ్లేషణలతో పాటు, ప్రశాంత్ కిషోర్ జన్‌సురాజ్ పార్టీ అధిక స్థానాలు నెగ్గకపోయినా, ఎన్డీయేకు అధికంగా నష్టంచేయవచ్చునన్న వ్యాఖ్యలు వినబడుతున్నాయి. ఉద్యోగ ఉపాధులు, మౌలిక సదుపాయాలు ఎన్నికల్లో ముఖ్యమే అయినప్పటికీ, కులం అంతకంటే ప్రధానంగా పనిచేయడం బిహార్ ప్రత్యేకత. కేవలం ఐదునెలల్లో సంక్షేమం పేరిట ముప్పైవేలకోట్ల రూపాయలు ఖర్చుచేసి, మరిన్ని వేలకోట్ల రూపాయల పథకాలు, ప్రారంభోత్సవాలు జరిపిన ఎన్డీయే ఈ మారు ఏ మేరకు లబ్ధిపొందుతుందో చూడాలి.

## పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ

**మొదటిపేజీ తరువాయి** – హాజరయ్యారు. ఈ సందర్భంగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలు, ముఖ్యంగా ఇంటింటి ప్రచారం, ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరే నాయకుల అంశాలపై ఈ భేటీలో కూలంకషంగా చర్చించినట్లు సమాచారం. ఉప ఎన్నికలో విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులందరినీ సమాయత్తం చేయాలని ఈ సమావేశంలో కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది.

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

**మొదటిపేజీ తరువాయి** – పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ఈ నిబంధనను తొలగించాలని తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని వేగంగా అమలులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయనుంది.ఈ ఆర్డినెన్స్ ద్వారా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018తో పాటు, మున్సిపల్ చట్టాల్లోనూ అవసరమైన సవరణలు చేయనున్నారు. ముఖ్యంగా, పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 21(3)ను పూర్తిగా తొలగించాలని కేబినెట్ స్పష్టం చేసింది. ప్రభుత్వ నిర్ణయం ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుందని, మరింత మందికి ప్రజాప్రతినిధులుగా పనిచేసే అవకాశం కల్పిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఈ సవరణలు పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

## హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన



**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను గురువారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన కారణంగా నగర జీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. పలు ప్రధాన రహదారులన్నీ జలమయమై, కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోవడంతో కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.నగరంలోని అల్వాల్, శామీర్‌పేట్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, అమీర్‌పేట్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్, ఎర్రగడ్డ సహా అనేక ప్రాంతాల్లో ఏకధాటిగా వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లపై వర్షపు నీరు భారీగా చేరడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి, నగరంలో తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.ఈ నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. మరో గంట వ్యవధిలో ఉప్పల్, తార్నాక, సికింద్రాబాద్, హిమాయత్‌నగర్, ఖైరతాబాద్, బేగంపేట్, మాదాపూర్, మియాపూర్, హైటెక్ సిటీ, శేర్లింగంపల్లి వంటి ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.వాతావరణ శాఖ హెచ్చరికలతో హైదరాబాద్ నగర పోలీసులు కూడా స్పందించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రయాణాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాల్లో వేచి ఉండాలని, ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. తెలంగాణ వ్యాప్తంగా నెలకొన్న వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు వాతావరణ శాఖ అప్‌డేట్‌లను గమనిస్తూ ఉండాలని అధికారులు తెలిపారు.

# వర్షాలపై ప్రభుత్వం హైఅలర్ట్

**మొదటిపేజీ తరువాయి** – ఇప్పటికే దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి 24 గంటలూ పనిచేసే విధంగా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. "లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా చూడాలి. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. చెరువులు, వాగులు, కాలువలు పర్యవేక్షణలో ఉండాలి. బలహీనమైన గట్లు పటిష్టం చేయాలి" అని సీఎం సూచించారు.

**శాఖల సమన్వయం పై స్పష్టత:** రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, విద్యుత్, ఆర్ అండ్ బి శాఖలు సమన్వయ చేసుకుంటూ పని చేయాలని సీఎం ఆదేశించారు. వర్షాల తర్వాత అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వైద్య శాఖ తక్షణ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. వర్షాల తీవ్రత తగ్గిన తర్వాత కూడా డెంగీ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

**శాఖలకు స్పష్టమైన మార్గదర్శకాలు:** తీవ్ర వర్షాలు, పిడుగులతో కూడిన పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సజావుగా పనిచేసేలా చూడాలని, వర్షపు నీరు నిల్వ కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. "పిడుగులతో కూడిన వర్షాలు పడుతున్నప్పుడు రైతులు పంట పొలాల్లో ఉండరాదు. వారందరికీ హెచ్చరిక సందేశాలు పంపాలి" అని ఆమె జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఇరిగేషన్ అధికారులు కట్టల వద్ద ఇసుక బ్యాగులు, పంపులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

**విద్యుత్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు:** విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వర్షాల ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులు, డిస్కమ్ ఛైర్మన్‌లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. "ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు కూలే ప్రమాదం ఉందని అంచనా వస్తే వెంటనే పునరుద్ధరణ బృందాలు సిద్ధం కావాలి," అని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు 24 గంటలూ అందుబాటులో ఉండాలని సూచించారు.

**మంత్రి నారాయణ సమీక్ష:** మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పట్టణ ప్రాంతాల్లో కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల నేపథ్యంలో అన్ని మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం ఫీల్డ్‌లో ఉండాలని సూచించారు. ప్రతి మున్సిపాలిటీలో 24 గంటలూ పనిచేసే కాల్ సెంటర్ వ్యవస్థను సిద్ధం చేయాలని, అవసరమైతే ప్రైవేట్ మినరల్ వాటర్ ప్లాంట్లను కూడా తనిఖీ చేయాలని ఆదేశించారు. "ప్రజల సమస్యలు ఒక్కటైనా నిర్లక్ష్యం చేయరాదు. ప్రతి ఫిర్యాదుకు వెంటనే స్పందించాలి" అని నారాయణ హెచ్చరించారు.

**తీరప్రాంత జిల్లాలకు అచ్చెన్నాయుడు హెచ్చరిక:** తీరప్రాంత జిల్లాల్లో వర్షాలు, గాలులు తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. "వర్షాల ప్రభావం అధికంగా ఉండే ప్రాంతాల్లో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదు. వంశధార, నాగావళి పరివాహక ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించండి" అని ఆయన ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డితో టెలిఫోన్ ద్వారా మాట్లాడి అన్ని ఏర్పాట్లు సమీక్షించారు. పోలీసు, రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అచ్చెన్నాయుడు సూచించారు.ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండటంతో వర్షాల ప్రభావం ఉన్నా పెద్దగా నష్టం జరగకుండా నియంత్రణలో ఉండనుంది. రాష్ట్రం అంతటా అధికారులు కంట్రోల్ రూమ్‌ల ద్వారా పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. సీఎం చంద్రబాబు నుంచి మొదలు, ప్రతి శాఖ మంత్రి వరకు అందరూ నేరుగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల భద్రతకు పూర్తి ప్రాధాన్యత ఇస్తున్నారు.

# పెట్టుబడులపై అబుదాబీలో చంద్రబాబు చర్చలు ఫలప్రదం

**మొదటిపేజీ తరువాయి** – కారణంగా పెట్టుబడిదారుల విశ్వాసం పెరిగిందని చెప్పారు.సాంకేతికతలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంటుందని తెలిపారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తాయని ఆయన వెల్లడించారు. ఇది దేశంలో సాంకేతిక విప్లవానికి దారితీసే అడుగు అవుతుందని చెప్పారు. "అమరావతి భవిష్యత్తు సాంకేతికత, ఇన్నోవేషన్, పెట్టుబడులకు హబ్‌గా మారుతుంది. ఇక్కడి నుంచి ఆవిష్కరణలు ప్రపంచానికి చేరుతాయి" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ (భాగస్వామ్య సదస్సు) కు రావాలని ఆయన అబుదాబీ ప్రతినిధులను ఆహ్వానించారు. పెట్టుబడుల దిశగా ఏపీ తీసుకుంటున్న వేగవంతమైన చర్యలను ప్రత్యక్షంగా చూడాలని సూచించారు. అబుదాబీ ప్రతినిధులు స్పందిస్తూ, త్వరలో ఏపీ పర్యటనకు వస్తామని, రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు.తర్వాత సీఎం చంద్రబాబు అబుదాబీ నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. భారత్‌లో తమ వ్యాపారాన్ని విస్తరించాలనే ఆసక్తి ఏడీఎన్‌వోసీ ప్రతినిధులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌కి దక్షిణాసియాకు సమీపంగా సుదీర్ఘ తీరప్రాంతం ఉండటం వల్ల ఇంధన, పెట్రో కెమికల్ రంగాలకు విశేష అవకాశాలు ఉన్నాయని వివరించారు. "ఏపీ భౌగోళికంగా వ్యూహాత్మకంగా ఉన్న రాష్ట్రం. పెట్రో కెమికల్ పరిశ్రమలు, గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులకు ఇది సరైన వేదిక." అని సీఎం చంద్రబాబు వివరించారు.రోజంతా జరిగిన అధికారిక సమావేశాల అనంతరం సీఎం బృందం అబుదాబీలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలతో విందు భేటీలో పాల్గొన్నారు. ఈ నెట్‌వర్క్ లంచ్‌లో పలు రంగాల ప్రముఖ సంస్థల సీఈవోలు పాల్గొన్నారు. వీరిలో జీ-42 సీఈవో మనుకుమార్ జైన్, ఏడీఐసీ గ్లోబల్ హెడ్ లలిత్ అగర్వాల్, ఐహెచ్‌సీ సీఈవో అజయ్ భాటియా, డబ్ల్యుఐవో బ్యాంక్ సీఈవో జయేష్ పాటిల్, పాలిగాన్ మార్ఫిక్ సీఈవో జయంతి కనాని, ట్రక్కర్ సీఈవో గౌరవ్ బిశ్వాస్, పాలసీ బజార్ గ్రూప్ సీఈవో యశిష్ దహియా, ఇన్స్యూరెన్స్ మార్కెట్ సీఈవో అవినాష్, ఇన్నార్ట్ సీఈవో అజార్ ఇక్బాల్, జీఐఐ సీఈవో పంకజ్ గుప్తా, నూన్ సీఈవో ఫరాజ్ ఖలీద్, ఇన్సెప్షన్ సీఈవో ఆషీష్ కోషి తదితరులు పాల్గొన్నారు. సీఎం ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడి వాతావరణం, పరిశ్రమల విధానాలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్య మానవ వనరుల లభ్యత, రవాణా సౌకర్యాల గురించి వారికి వివరించారు.

# ఏపీ ఆరోగ్య విద్యలో కొత్త శకం

**మొదటిపేజీ తరువాయి** – పారామెడికల్ కోర్సుల పాఠ్య ప్రణాళికలను ప్రపంచస్థాయికి అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో అమలు చేస్తున్న కఠినమైన అక్రిడిటేషన్ వ్యవస్థల తరహాలో ఏపీలో కూడా కరికులం రూపకల్పన చేయాలని విజ్ఞప్తి చేశారు. శిక్షణలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), టెలిమెడిసిన్ వంటి ఆధునిక డిజిటల్ హెల్త్ టూల్స్‌ను అనుసంధానించాలని సూచించారు. ఏపీలోని వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీకి ఉన్న ఫార్మా, హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌ను పరిచయం చేసి, పరిశ్రమలతో భాగస్వామ్యాలు కుదిరేలా చూడాలని కోరారు. అంతేకాకుండా, ఏపీలోని గిరిజన ప్రాంతాలు, టాస్మానియాలోని మారుమూల కమ్యూనిటీలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వంటి అంశాలపై ఉమ్మడి పరిశోధనలు చేపట్టాలని లోకేశ్ ప్రతిపాదించారు. ఏపీలోని నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకుల కోసం స్టూడెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆస్ట్రేలియాలోని ఉద్యోగ అర్హతలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులకు ప్రత్యేక స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు అందించాలని, తద్వారా వారి ప్లేస్‌మెంట్ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.ఈ ప్రతిపాదనలపై ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్ సానుకూలంగా స్పందించారు. ప్రపంచంలోని టాప్ 2 శాతం యూనివర్సిటీలలో తమది ఒకటని, ఇప్పటికే తమ వర్సిటీలో 1,500 మందికి పైగా భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఐఐటీలతో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ వంటి ప్రాజెక్టులపై పనిచేస్తున్నామని, కేరళ వంటి రాష్ట్రాలతో నర్సింగ్ విద్యకు సంబంధించి ఒప్పందాలు ఉన్నాయని గుర్తుచేశారు. లోకేశ్ ప్రతిపాదనలను పరిశీలించి, ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్, బ్రిటీష్ బహుళజాతి ఆరోగ్య సంరక్షణ, బీమా సంస్థ అయిన బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజల్ సెజ్ పాల్‌తో కూడా సమావేశమయ్యారు. ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఆరోగ్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు. దీనిపై స్పందించిన బిజల్ సెజ్ పాల్, తమ సంస్థ 190 దేశాల్లో 38 మిలియన్ల వినియోగదారులతో పనిచేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను తమ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మోదీ నాయకత్వంలో ఒక్క ఏడాదిలోనే 200కి పైగా కీలక మైలురాళ్లు

**మొదటిపేజీ తరువాయి** – సామర్థ్యాన్ని పెంచేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడు తుందని అన్నారు.ప్రధాని మోదీ నేతృత్వంలో జనవరి నుంచి ఇప్పటి వరకు దాదాపు 200కి పైగా కీలక మైలురాళ్లను సాధించాం. జనవరి 6న ఆదిత్య ఎల్ 1 మిషన్ నుంచి సేకరించిన 10 టెరాబైట్ల సాంకేతిక డేటాను విడుదల చేశాం. ఆ తర్వాత ఫిబ్రవరిలోనే మరికొంత డేటాను రిలీజ్ చేశాం. ఇప్పటి వరకు ఆదిత్య మిషన్ నుంచి దాదాపు 15 టెరాబైట్ల డేటాను ప్రచురించాం. తొలిసారిగా ఆర్బిట్ డాకింగ్ ప్రయోగం స్పేడెక్స్‌ను జనవరి 16న చేపట్టాం. గంటకు 28,400కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే రెండు ఉపగ్రహాలను డాకింగ్ చేశాం. ఆల్గారిథమ్స్, కెమెరాలుతో పాటు వివిధ వ్యవస్థలను ఉపయోగించి ఈ రెండు శాటిలైట్లను విజయవంతంగా డాకింగ్ చేశాం. ఫలితంగా ప్రపంచంలోనే స్పేస్ డాకింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ రికార్డ్ సృష్టించింది. జనవరి 29న జీఎస్ఎల్‌వీ- ఎఫ్ 15 మిషన్ ప్రయోగించాం. ఇది శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి చేసిన వందో ప్రయోగం.గగన్‌యాన్ ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు వచ్చిందని, దాదాపు 85-90 పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. వీటిపై ప్రస్తుతం అంతర్గత పరీక్షలు, సాఫ్ట్‌వేర్ పనితీరును పరిశీలిస్తున్నామని చెప్పారు. దీనికంటే ముందుగా మూడు మానవ రహిత మిషన్‌లు చేపడతామని వెల్లడించారు. బ్లూబర్డ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం ఇస్రోకు అందిందని, ప్రయోగానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. దీని లాంఛ్ తేదీ ప్రధాని మోదీ సరైన సమయంలో ప్రకటిస్తారని, ఈ ఏడాది చివరి నాటికి లక్ష్యంగా పెట్టుకున్నామని గుర్తు చేశారు. చంద్రయాన్ 4 మిషన్ ప్రయోగానికి సన్నాహ దశలో ఉన్నామని, దీని ద్వారా సామర్థ్యాన్ని మరింత పెంచుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. గగన్‌యాన్, చంద్రయాన్, బ్లూబర్డ్ ప్రాజెక్టులు అంతరిక్ష, శాస్త్ర, సాంకేతిక రంగంలో భారత ఆత్మనిర్భరతను చాటుతాయని చెప్పారు. శాస్త్ర, సాంకేతిక రంగాల వారు ఒకే వేదికపై కలిసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ అన్నారు. పరస్పరం ఆలోచనలు పంచుకుని కలిసి పని చేస్తూ వచ్చే రెండు దశాబ్దాలకు మన విజన్‌ను రెడీ చేయాలని సూచించారు. గగన్‌యాన్, చంద్రయాన్ లాంటి ప్రాజెక్టులు సాధించడం కేవలం ఇస్రో ఘనత మాత్రమే కాదని, ఇందులో భారత సాంకేతిక వ్యవస్థ ఉమ్మడి కార్యాచరణ, సామర్థ్యం కనిపిస్తుందని తెలిపారు. కార్యక్రమాన్ని శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది. ఇందులో స్పేస్ డిపార్ట్‌మెంట్?, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ, డీఆర్‌డీఓ లాంటి సంస్థలు భాగస్వామం అవుతాయి. ఇందులో 40కి పైగా సాంకేతిక స్టార్టప్ సంస్థలు వారి ఆవిష్కరణలను ప్రదర్శిస్తారు.

# దోమలే లేని ఐస్‌లాండ్‌లో కనిపించిన దోమలు

**మొదటిపేజీ తరువాయి** – ప్రపంచంలో దోమలు లేని స్వర్గధామం ఏదైనా ఉందా అంటే నిన్నమొన్నటి వరకు ఐస్‌లాండ్ పేరు వినిపించేది. కానీ ఇప్పుడు ఆ ప్రత్యేకతకు తెరపడింది. చరిత్రలో తొలిసారిగా ఆ దేశంలో దోమలు కనిపించడం స్థానికంగా కలకలం రేపుతోంది. రికార్డు స్థాయిలో నమోదైన ఉష్ణోగ్రతల కారణంగానే ఈ మార్పు చోటుచేసుకుందని, దోమల ప్రవేశానికి అనువైన వాతావరణం ఏర్పడిందని నిపుణులు భావిస్తున్నారు. ఐస్‌లాండ్ రాజధాని రెక్‌జావిక్‌కు సమీపంలోని క్జోస్ అనే ప్రాంతంలో ఈ దోమలను గుర్తించారు. స్థానికంగా కీటకాలపై పరిశోధన చేసే బ్జోర్న్ హాల్టాసన్ అనే వ్యక్తికి గత వారం ఇవి కనిపించాయి. రాత్రిపూట చిమ్మటలను ఆకర్షించేందుకు వైన్‌లో నానబెట్టిన తాళ్లను ఉపయోగించగా, వాటిపై కొన్ని వింత కీటకాలు వాలాయి. వాటిని చూసిన వెంటనే, తాను మునుపెన్నడూ చూడని జీవులని ఆయన గ్రహించారు.వెంటనే ఆ కీటకాలను పట్టి, ఐస్‌లాండిక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురల్ హిస్టరీకి పంపించారు. అక్కడి శాస్త్రవేత్త మాథియాస్ ఆల్ఫ్రెడ్‌సన్ వాటిని పరిశీలించి, అవి 'కులిసెటా అనులాటా' అనే జాతికి చెందిన దోమలని నిర్ధారించారు. ఇవి శీతాకాలాన్ని సైతం తట్టుకుని బతకగలవని తెలిపారు. ఈ వార్తను హాల్టాసన్ సోషల్ మీడియాలో పంచుకుంటూ, "దోమలు లేని మన చివరి కోట కూడా కూలిపోయినట్టుంది" అని వ్యాఖ్యానించారు. సాధారణంగా ఐస్‌లాండ్‌లోని శీతల వాతావరణం, దోమలు వృద్ధి చెందడానికి అవసరమైన నిల్వ నీరు లేకపోవడం వంటి కారణాల వల్ల అక్కడ దోమలు ఉండేవి కావు. కానీ ఈ ఏడాది వసంతకాలంలో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరిగాయి. మే నెలలో వరుసగా 10 రోజుల పాటు ఉష్ణోగ్రత 20 డిగ్రీల సెల్సియస్ దాటింది. ఎగ్లిస్‌స్టాడిర్ విమానాశ్రయం వద్ద ఏకంగా 26.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ వాతావరణ మార్పులే దోమల మనుగడకు మార్గం సుగమం చేసి ఉంటాయని శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు.అయితే ఈ దోమలు ఐస్‌లాండ్‌లోకి ఎలా ప్రవేశించాయనే దానిపై స్పష్టత లేదు. ఓడలు, ఇక్కడికి చేరి ఉండవచ్చని హాల్టాసన్ అను మానం వ్యక్తం చేశారు.వాటి సంఖ్య ఇంకా ఎక్కువే ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ జాతి దేశంలో పూర్తిగా స్థిరపడిందా లేదా అనేది వచ్చే వసంతకా లంలో మరిన్ని పరిశీలనలు చేశాక తెలుస్తుందని ఆల్ఫ్రెడ సన్ తెలిపారు. ఈ పరిణామంతో, ప్రపంచంలో దోమలు లేని ఏకైక ప్రదేశంగా ఇప్పుడు అంటార్కిటికా మాత్రమే మిగిలింది. మానవ కార్యకలాపాల వల్ల భూమి, సముద్రాలు, వాతా వరణం విపరీతంగా వేడెక్కుతున్నాయని ఐక్యరాజ్యసమితి వాతావరణ సంస్థ ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో, ఐస్‌లాండ్‌లో దోమల ఆవిర్భావం పర్యావరణ మార్పుల తీవ్రతకు అద్దం పడుతోంది.

# మంత్రితో వివాదం, ఉద్యోగానికి రాజీనామా చేసిన తెలంగాణ ఐఏఎస్ అధికారి



**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ ప్రభుత్వంలో ఒక సీనియర్ ఐఏఎస్ అధికారికి, మంత్రికి మధ్య జరిగిన తీవ్ర వివాదం ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు (వీఆర్ఎస్) దారితీసింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో తలెత్తిన విభేదాల కారణంగా వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ బుధవారం తన పదవికి వీఆర్ఎస్ తీసుకున్నారు. నిజాయతీపరుడైన అధికారిగా పేరున్న రిజ్వీ, వ్యక్తిగత కారణాలతోనే పదవీ విరమణ చేస్తున్నట్లు పేర్కొన్నప్పటికీ, దీని వెనుక లిక్కర్ హోలోగ్రామ్ టెండర్ల వివాదం ఉన్నట్లు స్పష్టమవుతోంది.

**వీఆర్ఎస్‌ను అడ్డుకోవాలని మంత్రి ప్రయత్నం**

మద్యం సీసాలపై అతికించే హై-సెక్యూరిటీ హోలోగ్రామ్‌ల టెండర్ల ప్రక్రియను రిజ్వీ ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. దీనివల్ల పాత వెండర్‌కే ప్రయోజనం చేకూరిందని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారంలో రిజ్వీ తీరు తీవ్ర తప్పిదమని, క్రిమినల్ చర్యలకు ఆస్కారం ఉందని పేర్కొంటూ, ఆయన వీఆర్ఎస్ దరఖాస్తును తిరస్కరించాలని కోరుతూ మంత్రి జూపల్లి స్వయంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి (సీఎస్) బుధవారం లేఖ రాయడం కలకలం రేపింది. అయితే, ప్రభుత్వం మంత్రి అభ్యంతరాలను పక్కనపెట్టి రిజ్వీ వీఆర్ఎస్‌ను ఆమోదించింది. ఆయన స్థానంలో వాణిజ్య పన్నుల కమిషనర్ ఎం. రఘునందన్ రావుకు రెవెన్యూ శాఖ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది.

**వివాదానికి నేపథ్యం ఇదే**

నకిలీ మద్యం, అక్రమ రవాణా, ఎక్సైజ్ పన్ను ఎగవేతను అరికట్టేందుకు హోలోగ్రామ్‌లు కీలకం. వీటి టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని గత ఏడాది ఆగస్టు నుంచే తాను రిజ్వీకి సూచిస్తున్నట్లు మంత్రి జూపల్లి తెలిపారు. అయితే, సెప్టెంబర్‌లో రిజ్వీ టెండర్ల నిపుణుల కమిటీని పునర్వ్యవస్థీకరించాలని ప్రతిపాదించడమే కాకుండా, ఛైర్మన్ పదవి నుంచి తప్పుకున్నారు. ఈ ప్రతిపాదనను మంత్రి తిరస్కరించినా, రిజ్వీ ఆ ఫైలును మంత్రిని కాదని నేరుగా ముఖ్యమంత్రికి పంపడంతో వివాదం ముదిరింది. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 23 కంపెనీలు బిడ్లు దాఖలు చేసినా టెండర్ల ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో, ఈ ప్రతిష్టంభన నడుమ రిజ్వీ వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరిణామంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు అవినీతి సొమ్ము పంపకాల విషయంలో గొడవ పడుతున్నారని, దానికి అధికారులు భాగస్వాములు కాకపోవడంతో వారిని వేధిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మంత్రి జూపల్లి చెప్పిన మాట వినలేదన్న కోపంతోనే రిజ్వీ వీఆర్ఎస్‌ను కూడా అడ్డుకోవాలని చూశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అక్రమాల్లో భాగస్వాములైతే గతంలో కొందరు అధికారుల మాదిరిగా జైలుకు వెళ్లాల్సి వస్తుందని తెలిసే అధికారులు పదవుల నుంచి తప్పుకుంటున్నారని కేటీఆర్ గురువారం వ్యాఖ్యానించారు.

# ఏజెన్సీలో నిరంతరం ప్రభుత్వ వైద్య సేవలు

## ప్రభుత్వ ఆసుపత్రి & సెంట్రల్ లైటింగ్ సిస్టం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క.



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి 13 కోట్ల 50 లక్షల రూ.. వ్యయంతో మరియు 12 కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగూడ బైపాస్ రోడ్డు నుండి మైలారం రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క.. ఈ కార్యక్రమంలో చల్ల నారాయణరెడ్డి, వజ్జ సారయ్య, సుంకరబోయిన మొగిలి, బానోత్ రూప్ సింగ్, పుష్పలత, వీరనేని వెంకటేశ్వర్లు, కర్ర జనార్ధన్ రెడ్డి. బిట్ల శ్రీనివాస్, రణధీర్ సారంగం రాజేశ్వర్ రమేష్ యాకయ్య ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం & హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క



**కొత్తగూడ తెలంగాణ సేన :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పోగుళ్ల పల్లి లో ధాన్యం & మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన మంత్రి సీతక్క..మహబూబాబాద్ జిల్లాలో ధాన్యం కటింగ్ లేదా అని డిసిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ .. ముఖ్యంగా అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు ధాన్యం కటింగ్ లేకుండా రైతుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న అధికారులు శాశ్వతంగా హృదయాల్లో నిలిచిపోతారు కొత్తగూడ గంగారం లో ధాన్యం నిల్వ కొరకు ప్రత్యేక స్థలాలు సేకరించి గోదాములు కట్టిస్తామని వ్యవసాయ అన్నదాతలకు త్వరలోనే రెండు పంటలకు నీరు అందించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు రైతు లేనిదే రాజ్యం లేదు ప్రజా ప్రభుత్వంలో పంచవర్ష ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని మొదటి ప్రాధాన్యత వ్యవసాయ రంగంకు ఎంచుకొని అనేక సంక్షేమ పథకాలతో పాటు పంటలు పండుట కు ప్రధానంగా నీరు అవసరం పంట సాగు కొరకు నీరు అందిస్తామని అన్నారు. తదానంతరం గుండం తిమ్మాపూర్ లో హెల్త్ సబ్ సెంటర్ కొరకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క.. ఈ కార్యక్రమంలో చల్ల నారాయణరెడ్డి, దేశిడి శ్రీనివాస్ రెడ్డి, సుంకరబోయిన మొగిలి, బోనగిరి యాకయ్య, గజ్జి కొమురెల్లి, లు పాల్గొన్నారు. గుండం తిమ్మాపూర్ లో వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు ,నారాయణ రెడ్డి మొగిలి, రూప్ సింగ్, కర్ర జనార్దన్ రెడ్డి బిట్ల శ్రీనివాస్, పులుసం పుష్పలత శ్రీనివాస్, వెంకన్న , రణధీర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్:అక్టోబర్ 23:తెలంగాణ సేన న్యూస్:** కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియాను తరిమేద్దాం



**ముధోల్ :అక్టోబర్:తెలంగాణ సేన న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం వ్యాధుల నివారణే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నది. ఇందులో భాగంగా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు జిల్లాలో ఫైలేరియా( బోదకాలు) నిర్మూలన కోసం పకడ్బందీ ప్రణాళిక రూపొందించారు. వ్యాధిని గుర్తించేందుకు సర్వే చేస్తున్నారు ఈ నేపథ్యంలో బాసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు ముధోల్ మండలం న్యూ ముద్గల్ గ్రామంలో గురువారం ఫైలేరియా(బోదకాలు) ఇంటింటి తిరుగుతూ సర్వే చేపట్టి బ్లడ్ శాంపిల్స్ సేకరించారు.అనంతరం వైద్య అధికారులు మాట్లాడుతూ బ్రాంక్రాఫ్ట్ అను సూక్ష్మ జీవి వలన ఫైలేరియా సంక్రమిస్తుంది.ఈ వ్యాధి క్యులేక్స్ దోమ కాటు ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తిస్తుంది. దోమ కుట్టిన సంవత్సరం తర్వాత కానీ వ్యాధి లక్షణాలు బయటకు కనిపించవు. దోమలు సాధారణంగా మన ఇంటి చుట్టూ ఉండే మరుగు నీటి గుంటల్లో, సెప్టిక్ ట్యాంకుల్లో (గుడ్లు పెట్టి) అభివృద్ధి చెందుతాయి అని అన్నారు. ఫైలేరియాకు కారణమయ్యే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లోని తడి, పొడి చెత్తలను వేరు చేసి సంపద కేంద్రాలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డబ్లుఎచ్ఓ టీమ్, సూపర్వైజర్ సునంద, ఎల్ టీ వెంకటేశ్వర్ శర్మ,హెల్త్ అసిస్టెంట్ గంగారాం, ఏ ఎన్ ఎం సరస్వతి, రాజశ్రీ, ఆశలు పాల్గొన్నారు.

# మరణపు జీవనం

జుట్టు తీరు కాస్త కూడా
చెరగనీకు తమ్ముడా
నినుద కన్న పేగు
ఎంతగానో తల్లడిల్లిపోయినా

మార్గ మధ్యలో మద్యం సీసాల
జాడ వెతకర తమ్ముడా
నీ భార్య చూసే ఎదురు
చూపులుజి
చివరి చూపులుగ మారినా

రివ్వునెళ్లి రద్దీ రోడ్డులో
దుమ్ములేపర తమ్ముడా
నీ పసి బిడ్డల ముఖాల్లో
చిరు నవ్వులెగిరిపోయినా

బండి బ్రేకులు బద్ధకంతో
అసలే ముట్టకు తమ్ముడా
పక్కనోల్లనూ నీతో సావులో
సంకనెట్టుకు పోయినా


బండి నడుపుతూ
సెల్లు ఫోనులో సొల్లునాపకు తమ్ముడా
స్నేహగాళ్ల ముచ్చట్లలో ఒకరి
సంఖ్య తగ్గిపోయినా

అధిక వేగపు ఆనంద
లోకాలకు పయనమవ్వు
తమ్ముడా

తిరిగి రాని అనంత లోకాలకు
అతి త్వరగా నువ్వు చేరినా

రెప్ప మూసి ఓ
రెండు క్షణాలు కునుకేయర తమ్ముడా
కుటుంబ కనులలో కన్నీళ్ళు
రక్తపుటేరులై రోజులన్నీ పారినా

ఇకనైనా ఈ మరణపు జీవనం
విడిచిపెట్టు తమ్ముడా
విలువైన సంపూర్ణ జీవితపు మరణం
నీ దరి చేరే దాకా?



**నేపా సంతోష్ అచ్యుత్ కుమార్**
అసిస్టెంట్ ప్రొఫెసర్,
కాళోజి ప్రతిభ పురస్కార గ్రహీత.

# ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాల్లో ఉండాలి








**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 23 (తెలంగాణ సేన) :** రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాలో సభ్యురాలుగా ఉండాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. జిల్లాలోని సెర్ప్ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా పలువురికి పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో మాట్లాడారు. సెర్ప్ ప్రతిజ్ఞ ప్రకారం అందుకున్న విజయాన్ని అందరికీ పంచుదాము అనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద పేద మహిళలను ఆర్థికంగా ఉన్నత స్థానాలకు తీసుకెళ్లలనేదే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోని పేద మహిళలు మహిళా స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని, వారికి బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించి ఆర్థికంగా ఎదిగేలా మద్దతు ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఎస్ హెచ్ జీలకు భవనాలు ఉండాలని, సభ్యులందరూ అక్షరాభ్యాసం పూర్తి చేయాలని, వృద్ధ మహిళల, దివ్యాంగుల, కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్, సోలార్ పవర్ యూనిట్, మండలానికి ఒక ఆర్టీసీ బస్సు ఇప్పించేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో పేద గర్భిణీలు, పోషకాహార లోపం ఉన్న పిల్లలను దత్తత తీసుకుని వారికి పోషకాహారం అందించాలని పిలుపు ఇచ్చారు. ఎస్ హెచ్ జీలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేలా చూడాలని ఆదేశించారు. దీంతో మిగతా వారికి బ్యాంకుల నుంచి రుణాలు ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రుణాల రికవరీలో జిల్లా రాష్ట్రంలోనే ముందు స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. రానున్న ఉగాదిలోగా జిల్లాలోని మహిళలందరూ కనీసం చదువుకొని తమ బ్యాంకు ఇతర అన్ని కార్యకలాపాలు పూర్తి చేసుకునేలా తీర్చిదిద్దాలని పిలుపు ఇచ్చారు. ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యురాలుగా చేరాలని, వారు ఆర్థికంగా ఎదగాలని, విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలోని మహిళా సంఘాలకు 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించామని, పేద ఎస్ హెచ్ జీ సభ్యులు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు ఇప్పటిదాకా ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున మొత్తం రూ. 10 కోట్లు ఇచ్చామని, వీఓ బిల్డింగ్స్ నిర్మాణానికి కృషి చేస్తామని, పెట్రోల్ బంక్, సోలార్ పవర్ యూనిట్ ఇతర పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, డిఆర్ డిఓ శేషాద్రి అడిషనల్ డిఆర్ డిఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆగమైంది: కేసీఆర్

– జూబ్లీహిల్స్ బైపోలులో బీ ఆర్ ఎస్ నేతలకు దిశానిర్దేశం..






**తెలంగాణ సేన న్యూస్, హైదరాబాద్:** జూబ్లీహిల్స్ బైపోల్ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ఈ సందర్భంగా పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్ళడం, ఇంటింటికి "కాంగ్రెస్ బాకీ కార్డులు" పంపడం వంటి వ్యూహాలను అమలు చేయాలని సూచించారు. కేసీఆర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు: "కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి." అని ఆయన అన్నారు. ఈ దిశగా పార్టీ నేతలలో అవగాహన, విశ్లేషణాత్మక ప్రచారం జరపాలని పేర్కొన్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.పార్టీ వర్గాల ప్రకారం, కేసీఆర్ ఇచ్చిన సూచనలు బైపోల్ ప్రచారానికి ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా స్థానిక సమస్యలను, ప్రభుత్వ కార్యక్రమాల వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడంపై కేంద్రీకరించబడ్డాయి. నియోజకవర్గాల లోపాలను చర్చించి, ప్రతిభావంతులైన నాయకులు ప్రచారాన్ని పార్టీ కీలక నేతలు తెలిపారు. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ వ్యాఖ్యలు బైపోల్ తీరు పై బీఆర్ఎస్ ప్రచార యత్నాలను మరింత శక్తివంతం చేయాలని అన్నారు . కాంగ్రెస్ వైఫల్యాలపై దృష్టి పెట్టడం ద్వారా స్థానిక ఓటర్లలో నిరాశను ఉత్పత్తి చేయడంతో పాటు బీఆర్ఎస్ పక్షాన్ని బలోపేతం చేయాలని ఇది లక్ష్యం.ప్రచారం నేపథ్యంలో నియోజకవర్గంపై పార్టీ కార్యకర్తలు, సమన్వయకర్తలు మరింత షిఫారసులు, గ్రామాల నుండి పట్టణ మార్గాల వరకు యాత్రలు నిర్వహించి, ఇంటింటికి సందేశం తీసుకెళ్తారని ఆయన అన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలం

## అసదుద్దీన్ ఒవైసీ కనుసన్నల్లో హెూం శాఖ

## హోం మంత్రిత్వ శాఖను దగ్గర పెట్టుకొని చోద్యం చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి .

## బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.





**నిర్మల్ :అక్టోబర్ 23:తెలంగాణ సేన న్యూస్ :** గో సంరక్షణలో భాగంగా MIM గుండాల దాడిలో గాయపడ్డ బాధితుడిని పరామర్శించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. హైదరాబాద్ లోని ఘట్కేసర్ దగ్గర గో మాతని రక్షించినందుకు ఎంఐఎం గుండాలు కాల్చిన సోను సింగ్ (ప్రశాంత్) పై జరిగిన క్రూర దాడిని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. నేడు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో బాధితుడిని సహచర ఎమ్మెల్యేలతో కలిసి వెళ్ళి పరామర్శించారు. అనంతరం వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గో సంరక్షణ చట్టాలను కఠినతరం చేయాలని, వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వరుసగా హిందువులపై దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి ఖచ్చితంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని అన్నారు. సంబంధిత హెూం శాఖ ను ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని చోద్యం చూసినట్లు చూడటం సరికాదని అన్నారు. మజ్లిస్ ఓట్లకోసం రాష్ట్ర ప్రభుత్వం అసదుద్దీన్ ఓవైసీ కనుసన్నల్లో హెూం శాఖను నడిపిస్తున్నారని మండిపడ్డారు. నిందితులను కఠినంగా శిక్షించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం చేపడతామని హెచ్చరించారు. రాబోవు కాలంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, శాంతి భద్రతలు కాపాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు రామారావు పటేల్, పాల్వాయి హరీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




**నిర్మల్ :అక్టోబర్ 23:తెలంగాణ సేన న్యూస్.** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద నిర్వాహకుల సమాచారం, టెంట్, త్రాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. రైతులకు వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి టోల్ ఫ్రీ నంబరు 9182958858 ను ప్రదర్శించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని వివరించారు. సరిపడినంతమంది సిబ్బంది, కూలీలు, సరిపడినన్ని లారీలను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఎటువంటి ఇబ్బందులు కలిగినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సరిపడినన్ని తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, టార్పలిన్ లు, గన్ని సంచులు, ఉంచుకోవాలన్నారు. అధికారులు నిరంతరం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేస్తూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతుందో లేదో చూడాలని అన్నారు. రోజువారీగా వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను రోజువారీగా నివేదికలను తమకు అందజేయాలని తెలిపారు. సన్న, దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు నిర్ణిత గడువులోగా డబ్బులు జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, మేనేజరు సుధాకర్, డిఆర్డివో విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన



**ముధోల్: 23అక్టోబర్ తెలంగాణసేన న్యూస్. :** ముధోల్:మండల కేంద్రమైన ముధోల్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 6,7 వ తరగతి విద్యార్థులు క్షేత్రస్థాయిలో భాగంగా ముధోల్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ మాస్టర్ గంగయ్య, పోస్ట్ మెన్ పంకజ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో విధుల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు వివిధ సందేహాలపై వివృతి చేసుకున్నారు.

# ముమ్మరంగా పారిశుధ్య పనులు

..పనులను పర్యవేక్షిస్తున్న ఈఓ అన్వర్ అలీ





**ముధోల్, అక్టోబర్ 23(తెలంగాణ సేన న్యూస్):** మేజర్ గ్రామ పంచాయతీ ముధోల్ మండల కేంద్రంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.గురువారం మండలకేంద్రమైన ముధోల్ లోని ఆయా కాలనీలలో తిరుగుతూ పారిశుధ్య కార్మికులు చేపడుతున్న పనులను గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.గ్రామంలో అభివృద్ధితో పాటు స్వచ్ఛ వాతావరణం ఏర్పాటు చేయడం తమ బాధ్యతగా అన్ని విధాలుగా కృషి చేస్తున్నామనారు. అంతే కాకుండా వ్యాపారస్తులు,ప్రజలు పర్యావరణానికి హానికలిగించే ప్లాస్టిక్ వ్యర్థాల వాడకం నిషేధించి చెత్తను ఎక్కడంటే అక్కడ పడేయకుండా చెత్తబుట్టిలో వేసుకోవాలని సూచించారు.జమ చేసిన చెత్తను రోజు వారిగా చెత్త సేకరించే వాహనంలో వేసి సిబ్బందికి సహకరించాలని విన్నవించారు. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా రోజు వారిగా ఆయా వీధుల్లో మురికి కాలువలను శుభ్రం చేయడం,ఇంటింటికి వెళ్తూ చెత్తను సేకరించడం, ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన కల్పించడం వంటి పలు విధులను చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ పూజలు





**వేములవాడ, అక్టోబర్ 23 (తెలంగాణ సేన) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తి వాచకంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఇంచార్జి కలెక్టర్ దంపతులకు ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

# న్యాయవాదిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

## నిందితుల తరఫున న్యాయవాదులు వకాలత్ వెయ్యొద్దు

## వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం




**వేములవాడ, అక్టోబర్ 23 (తెలంగాణ సేన) :** సిరిసిల్ల కోర్టు సీనియర్ న్యాయవాది వరద మారుతి పై ఈ నెల 17 న జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు జూనియర్, సీనియర్ కోర్టు విధులు బహిష్కరించి, కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ న్యాయవాదిపై దాడికి పాల్పడిన నిందితుల తరఫున న్యాయవాదులు కోర్టులో వకాలాత్ దాఖలు చేయొద్దని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, కమటం అంజయ్య, మాదాసు దేవయ్య, పర్లపెల్లి అంజయ్య, నక్క దివాకర్,నాగుల సంపత్ గౌడ్, గొంటి శంకర్, రేగుల రాజకుమార్, జెట్టి శేఖర్, భీమ మహేష్ బాబు, కనికరపు శ్రీనివాస్, వడ్లకొండ శ్రీకాంత్, యమ తిరుపతి, నేదురి అభిలాష్, గుడిపల్లి మహేష్, తదితరులు ఉన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో రైమత్ నగర్ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో ముందంజ..

## బీ,ఆర్,ఎస్-సోషల్ మీడియా కన్వీనర్ గోపీచంద్.





**తెలంగాణ సేన న్యూస్:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహీమత్ నగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్, కమలానగర్ బస్తీలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గోపీచంద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగింది. ఈ సందర్భంగా గోపీచంద్ బస్తి ప్రచారంలో ప్రజల తో మమేకమై అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేసిన కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. ఆ సేవా సంకల్పాన్ని కొనసాగించాలంటే కారు గుర్తుకే ఓటు వేసి మాగంటి సునీతను గెలిపించాలన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువత ఉత్సాహంగా పాల్గొని పార్టీ అభ్యర్థికి బలమైన మద్దతు తెలిపారు.

# అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) గా బాధ్యతలు స్వీకరించిన గరిమా అగ్రవాల్





**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 23 (తెలంగాణ సేన) :** రాజన్నసిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి అదనపు కలెక్టర్ చేరుకోగా, అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఎం హరిత సెలవుపై వెళ్లగా, ఇంచార్జి కలెక్టర్ గా సైతం గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర గ్రామం శ్రమ జీవుల గ్రామం... అభివృద్ధికి ఆమడ దూరం...









**స్టేషన్ ఘన్ పూర్, తెలంగాణ సేన న్యూస్:** జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలంలోని సాగరం గ్రామం ు చుట్టూ ప్రకృతి సోయగాలు, సాదాసీదా జీవన విధానం, శ్రమజీవుల గ్రామం. కానీ ఈ అందమైన ఊరికి ఒక చేదు నిజం ఉంది ు అభివృద్ధి దిశలో సాగరం ఇంకా వెనుకబడిపోయింది. గ్రామంలో మొత్తం రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంది. వర్షం పడితే బురద, ఎండల్లో దుమ్ము ు ప్రజల జీవితం ఇబ్బందుల్లోనే ఉంది. ముఖ్యంగా ఎస్సీ కాలనీ పరిస్థితి మరింత దారిద్రంగా ఉంది. వర్షాకాలంలో చిన్న పిల్లలు స్కూల్‌కు వెళ్ళడానికే బురదలో జారిపడుతున్నారు. మహిళలు, వృద్ధులు రోడ్డు మీద నడవడమే కష్టమైపోయింది. ఇక రాత్రివేళల్లో వీధిలైట్లు లేక చీకటి చెలరేగిపోతుంది. కొంతమంది లైట్లు పనిచేయడం లేదు, చాలా చోట్ల పూర్తిగా మాడిపోయాయి. చీకట్లో బయటకు రావడం కూడా ప్రమాదకరమైపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “మన ఊర్లో చీకటి వెలుగుకంటే ఎక్కువ” అంటున్నారు ప్రజలు. గ్రామస్థుల ప్రకారం, ఇక్కడ నాయకులు పేరుకే నాయకులుగా ఉన్నారు. కానీ గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయడం లేదు. పైగా కొంతమంది స్థానిక నేతలు తమ ఆధిపత్యం కాపాడుకోవడానికి తప్పుడు సమాచారాన్ని ఎమ్మెల్యేకి అందిస్తూ, గ్రామ నిధులు అడ్డుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

గత ప్రభుత్వ కాలంలో సాగరంలో ఒక్క అభివృద్ధి పనీ జరగలేదు. ఇప్పుడు ప్రజల ఆశలతో వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కడియం శ్రీహరి గారి నేతృత్వంలో ఉంది. గ్రామ ప్రజలు ఈసారి తమ ఊరికి న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నారు. ప్రధానంగా జఫర్‌గడ్ - సాగరం - గరిమెళ్ల -అయిలవోని దేవస్థానం వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలతో నిండిపోయి ఉంది. రోజూ వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగించే ఈ రహదారి మీద వాహనాలు నడపడం కష్టంగా మారింది. ఈ సమస్యలపై గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలు తెలియజేశారు.

**‘మా కాలనీ రోడ్లు, లైట్లు రెండూ దయనీయం : భాష్పాక ప్రమీల (ఎస్సీ కాలనీ మహిళా నాయకురాలు):**

“మా కాలనీ రోడ్లు, లైట్లు రెండూ దయనీయంగా ఉన్నాయి. రాత్రివేళ చీకట్లో బయటకు రావడం కూడా భయం వేస్తోంది. వర్షం పడితే చిన్న పిల్లలు స్కూల్‌కి వెళ్ళలేరు. మా పరిస్థితి తెలుసుకొని ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించాలని కోరుకుంటున్నాం.”

**ఎవరూ అభివృద్ధి కోసం ముందుకు రావడం : బొజ్జు అరుణ్ (కిరణ్) (యువకుడు, సాగరం):**

“గ్రామంలో ఎవరూ అభివృద్ధి కోసం ముందుకు రావడం లేదు. కొంతమంది వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తున్నారు. ఇది సాగరం ఎదుగుదలకు అడ్డం అవుతోంది. ఎమ్మెల్యే స్వయంగా వచ్చి పరిస్థితి చూసి చర్యలు తీసుకోవాలి.”

**రోడ్లు, లైట్లు, డ్రైనేజీ అనే సదుపాయాలు కనీసం లేవు : తాటికాయల సురేందర్ (సామాజిక కార్యకర్త):**

“మా గ్రామంలో రోడ్లు, లైట్లు, డ్రైనేజీ అనే సదుపాయాలు కనీసం లేవు. ప్రజల ప్రభుత్వం వచ్చింది కాబట్టి ఈసారి మాత్రం సాగరానికి న్యాయం జరగాలని కోరుతున్నాం.”

**అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలంటే రాజకీయ విభేదాలు పక్కన పెట్టాలి : కత్తుల సుమన్ యాదవ్ (గ్రామ కాంగ్రెస్ నాయకుడు):**

“సాగరం ఊరిని నిజంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలంటే రాజకీయ విభేదాలు పక్కన పెట్టాలి. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే గారు స్వయంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలి.”

**గ్రామ ప్రజలు ఒకే స్వరంతో చెబుతున్నారు...**

“సాగరానికి న్యాయం చేయండి.. రోడ్లు వేయండి, డ్రైనేజీ నిర్మించండి, వీధిలైట్లు వెలిగించండి.”

ప్రజల ప్రభుత్వం వాగ్దానాలను నిలబెట్టుకుని సాగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పార్టీ పరంగా ఎన్నికలు వద్దు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలి

## బీసీ జేఏసీ డిమాండ్



**వేములవాడ, అక్టోబర్ 23 (తెలంగాణ సేన) :** పార్టీ పరంగా ఎన్నికలు జరపాలన్న ఆలోచన వద్దే వద్దు ఆలస్యమైన సరే,చట్టబద్ధంగా42శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి. రిజర్వేషన్లను సాదించి,ఇచ్చిన హామీ నిలుపుకుంటామని పదే పదే చెప్పి, ఇప్పుడు వెనుకడుగు వేస్తే,మాట తప్పినట్లుగా, మోసపూరిత మగును. 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరుపుటకు సంబంధించిన బిల్లులకు కేంద్రం నేటి వరకు ఆమోదం తెలుపక పోవడం,రాష్ట్ర హైకోర్టు,సుప్రీం కోర్టు ప్రతికూల తీర్పులు ఇవ్వడంతో, పార్టీపర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు తగిన నిర్ణయాలు గైకొనబోతున్నట్లుగా తెలుస్తున్నదని, రాష్ట్ర బీసీ జేఏసి కన్వీనర్ కొండ దేవయ్య పటేల్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ లు పేర్కొన్నారు. పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరపడం వద్దే వద్దని,కేంద్రం మెడలు వంచి రిజర్వేషన్లను సాధిస్తామని పదే పదే ప్రకటించినందున,ఇప్పుడు వెనుకడుగు వేస్తే,మోసపూరిత మగునని, చాల రాష్ట్రాల్లో ఏండ్ల తరబడి ఎన్నికలు జరుపలేదని,ఎన్నికలు ఆలస్యం అయిన సరే,రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా,42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలని బీసీ వర్గాలు కోరుకుంటున్నందున,కొత్త రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపాలని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు కోరారు. రెండు జాతీయ పార్టీలకు చెందిన ఎంపీలు,కేంద్ర మంత్రు లపై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నాలు కొనసాగించాలని ,కేంద్ర మంత్రులు బండి సంజయ్,కిషన్ రెడ్డిలు చొరవ తీసుకొని అఖిలపక్షంను రాష్ట్రపతిని,ప్రధానిని కల్పించాలని,పెండింగ్ బిల్లుల ఆమోదంకై కృషి చేయాలని, రాహుల్ గాంధీ పార్లమెంట్లో బిల్లుల గురించి ప్రశ్నించాలని, పార్లమెంటును స్తంభింపజేసి, అఖిలపక్షం తో, బీసీ జేఏసి నేతలతో ఢిల్లీని దిగ్బంధించి రిజర్వేషన్లను సాధించాలని దేవయ్య, నరేందర్లు విజ్ఞప్తి చేశారు. రెండు జాతీయ పార్టీలు పరస్పర విమర్శలకు తావు లేకుండా, సమిష్టిగా, సమన్వయంతో, సమా లోచనలతో, కేంద్రంపై ఒత్తిడి పెంచి రిజర్వేషన్లను సాధించి బీసీ బిడ్డలకు న్యాయం చేకూర్చాలని దేవయ్య,నరేందర్ లు జాతీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో బిసి రిజర్వేషన్ల పోరాటానికి ఏకం కావాలి

## బిసిల్లారా ఇకనైనా మేల్కోండి...

## సకలజనుల తరహాలో ఉద్యమిద్దాం...

## బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు, బిసి జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**తెలంగాణసేన :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై బిసి రిజర్వేషన్ల పోరాటం రాష్ట్రంలో రోజు రోజుకు ఉదృతం అవుతున్న సందర్భంగా బిసిలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు బిసి రిజర్వేషన్ల పోరాటం ఉగ్రరూపం దాలుస్తుందని ఈ అవకాశాన్ని ఒడిసి పట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వనుకు పుట్టే విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సకలజనుల సమ్మె తరహాలో బిసి జెఏసి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల జెండాలు పక్కన పెట్టి బిసి జెఏసి ఆధ్వర్యంలో బిసి జెండాలు పట్టుకుని రిజర్వేషన్లు సాధించుకునే వరకు ఉద్యమం చేసే సమయం ఆసన్నమైనదని అన్నారు. వరంగల్ గడ్డ అంటేనే పోరాటాల పురిటిగడ్డ అని అందులో నర్సంపేటకు ప్రత్యేక స్థానం ఉంటుందని గుర్తుచేశారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా బిసి లు కులాలకు అతీతంగా మేల్కొని 42 శాతం రిజర్వేషన్ల పోరాటంలో ఇప్పటికైనా బిసి లు రాజకీయ పార్టీలకు అతీతంగా జెండాలు పక్కన పెట్టి కులాలకు అతీతంగా అందరూ ఏకమై బిసి జెండాలు పట్టుకుని ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ కార్మిక సంఘం నాయకులు బండి వెంకటేశ్వర్లు, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ కార్యదర్శిలు గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ లు పాల్గొన్నారు.

# చిన్న గూడూరు మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన



**మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం అక్టోబర్.23 :** మహుబుబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ చిన్న గూడూరు కె.జి.బి.వి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడీ సెంటర్ ను, ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా కె.జి.బి.వి, జిల్లా పరిషత్ పాఠశాలలను పరిశీలించి, విద్యార్థుల సంఖ్య, పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, కిచెన్ షెడ్, స్టోర్ రూంను పరిశీలించి వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. తాజా కూరగాయలను మాత్రమే వాడాలని, అన్ని సరుకులు తగు పరిమాణం లో ఉండాలని సూచించారు. మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను, పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమమైన ఆహారాన్ని అందించాలని,అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఉండాలని, విద్యార్థుల యొక్క సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. పాట్యాంశాలలోని పలు అంశాలపై ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు.అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు, నమోదు, గర్భిణీ, బాలింతల సంఖ్య వంటి వివరాలను అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వడ్డించే భోజనం పరిశుభ్రంగా ఉండాలని, చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని,అన్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాలు, నిలువ చేసే ఫ్రీజర్స్, వ్యాక్సిన్ నిల్వ పద్ధతులను పరిశీలించి తగు సూచనలు చేశారు. మందుల రికార్డులను పరిశీలించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పాటశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సిబ్బంది, పి.హెచ్.సి వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# తడిసిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**తెలంగాణసేన** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో తడిసి రంగు మారిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేపట్టాలని ప్రభుత్వమే కొనుగోలు చేపట్టాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చంద్రన్న అన్నారు. సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజున మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించి అనంతరం అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాకు సంఘం జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రన్న మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడ్డ రైతు తన పంటలు అమ్ముకోవడానికి మార్కెట్ కు వస్తే తడిసిందని రంగు మారిందని కమిషన్ ఏజెంట్లు కొనుగోలుదారులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎక్కువ పెట్టిన పెట్టుబడి కూడా రాకా రైతు నిరాశతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రభుత్వ రంగ సంస్థలతో మొక్కజొన్న క్వింటాలకు 3000, పత్తి క్వింటాల్ 10000 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేపట్టాలని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల చూపుతున్న సవితి తల్లి ప్రేమ అని మాట్లాడారు.

# బీసీలకు కాంగ్రెస్, బీజేపీ ద్రోహం

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమం ఉధృతం

## పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ ఎందుకు పోరాడం లేదు?

## 9వ షెడ్యూల్‌లో చేర్చకపోతే రిజర్వేషన్లు సాధ్యం కాదు

## మహాధర్నా సన్నాహక సమావేశంలో బీసీ నేతల వెల్లడి



బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీసీలకు ద్రోహం చేస్తున్నాయని బీసీ సంఘాల నేతలు విమర్శలు గుప్పించారు. బీసీ సంఘాలు ఈ నెల 24న ధర్నాచౌక్‌లో తలపెట్టిన మహాధర్నా కోసం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో సన్నాహక సమావేశంలో నేతలు మాట్లాడారు. రవీంద్రభారతి, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీసీలకు ద్రోహం చేస్తున్నాయని బీసీ సంఘాల నేతలు విమర్శలు గుప్పించారు. బీసీ సంఘాలు ఈ నెల 24న ధర్నాచౌక్‌లో తలపెట్టిన మహాధర్నా కోసం బుధవారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో సన్నాహక సమావేశంలో నేతలు మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్, నేషనల్ బీసీ ఫెడరేషన్ చైర్మన్ జస్టిస్ వీ ఈశ్వరయ్య హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పెట్టి చేతులు దులుపుకున్నదని విమర్శించారు. బీసీలకు న్యాయం జరగాలంటే తమిళనాడు తరహాలో రిజర్వేషన్ బిల్లులను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, అదే శాశ్వత పరిష్కారం అని చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్నహామీనిరాష్ట్రంలోని కాంగ్రె స్‌ప్రభుత్వం,లోక్‌సభలో ప్రతిప క్షనేత రాహుల్ గాంధీ ఎందుకు పట్టించుకోవడం లేదనిప్రశ్నిం చా రు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఎందుకుఒత్తిడి తీసుకురావడం లేద ని జస్టిస్ ఈశ్వరయ్య ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో పెట్టకపోతే కోర్టులు కొట్టివేస్తాయని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, విశ్రాంత ఐఎఎస్ అధికారి టీ చిరంజీవులు తెలిపారు.రాష్ట్ర ప్రభు త్వానికిచిత్తశుద్ధి ఉంటే తమిళనాడు తరహాలో అఖిపక్షాన్ని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్లాలని సవాల్ విసిరారు. డిసెంబర్‌లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ బిల్లు పెట్టాలని, ఇండి కూటమి ఎంపీలతో కలిసి కేంద్రాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని చేతులో పట్టుకొని తిరుగుతున్న రాహుల్‌గాంధీకి కూడా బీసీల రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేదని స్పష్టమవుతుందని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం చేస్తున్న ఈ ఉద్యమం తెలంగాణ ఉద్యమం కంటే పదిరెట్లు పెద్దది అవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాల్‌రాజ్‌గౌడ్, సింగం నాగేశ్వర్‌గౌడ్, రాంనర్సింహాగౌడ్, దామోదర్‌గౌడ్, విజయభాస్కర్, బైరి శేఖర్, చామకూర రాజు, దుర్గయ్యగౌడ్, రాచాల యుగంధర్‌గౌడ్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తునిలో బాలికపై లైంగికదాడి కేసు.. చెరువులో దూకిన నిందితుడు



కాకినాడ జిల్లా తునిలో బాలికపై అత్యాచారం కేసు నిందితుడు తాటిక నారాయణరావుపరారయ్యాడు. బుధవారం అర్ధరాత్రి మేజిస్ట్రేట్ వద్ద హాజరుపరిచేందుకు తీసుకెళు ్తుండగా ఈ ఘటన చోటుచేసుకున్నది. నిందితుడు టీడీపీ నేత కావడం గమనార్హం. కాకినాడ జిల్లా తునిలోబాలికపై అత్యాచారం కేసు నిందితుడు తాటిక నారాయణరావు పరారయ్యాడు. బుధవారం అర్ధరాత్రి మేజిస్ట్రేట్ వద్ద హాజరుపరిచేందుకు తీసుకెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకున్నది. నిందితుడు టీడీపీ నేత కావడం గమనార్హం.జగన్నాథగిరిలోని ఏపీ గురుకుల బాలిక పాఠశాలలోచదవుతున్న బాలికపై (13) నారాయణరావు లైంగికదాడికి పాల్పడ్డాడు. గురుకుల పాఠశాలలో చదువుతున్న మనవరాలి వయసున్న బాలికకు తినుబండారాలు కొనిపెట్టి, మాయమాటలు చెప్పి దగ్గరయ్యాడు. ఆమెకు తాను తాతనంటూ సిబ్బంది వద్ద నమ్మబలికాడు. బాలిక ఆరోగ్యం బాగాలేదని, ఇంజెక్షన్ వేయిస్తానంటూ మంగళవారం బయటకు తీసుకువెళ్లాడు. తుని హంసవరం శివారులోని నిర్మానుష్యంగా ఉన్న ఓ తోటలోకి బాలికను తీసుకెళ్లాడు. అఘాయిత్యానికి పాల్పడుతున్న సమయంలో తోట కాపలాదారుడు గమనించి నిలదీయడంతో.. తాను కౌన్సిలర్‌ను అని, మాది వీరవరపుపేట అంటే దబాయించాడు. అయితే అతడు తన ఫోన్‌లో వీడియో తీస్తుండటంతో బాలికను గురుకుల స్కూల్‌లో వదిలేసి కొండవారపేట పారిపోయాడు. విషయం బాలిక కుటుంబసభ్యులు, స్థానికులు నారాయణరావుకు దేహశుద్ధి చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి అతడిని అరెస్టు చేశారు. ఈ క్రమంలో కోర్టుకు తరలిస్తుండగా చెరువులో దూకి గల్లంతయ్యాడు. వాష్‌రూమ్‌కు వెళ్తామంటే వాహనం ఆపామని, ఆ వెంటనే చెరువులో దూకేశాడని పోలీసులు చెప్పారు. నారాయణరావు కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టామన్నారు. అయితే నారాయణరావు పారిపోవాలని చూశాడా లేదా, అవమానంతో ఆత్మహత్యాయత్నం చేశాడా? తెలియాల్సి ఉంది.

## పిడుగుపాటుకు ఇద్దరు వ్యవసాయ మహిళా కూలీలు మృతి



ఎపీలోని గుంటూరు జిల్లా పొన్నూరులో పిడుగుపాటుకు ఇద్దరు వ్యవసాయ మహిళా కూలీలు మృతి చెందారు. ఏపీలోని గుంటూరు జిల్లా పొన్నూరులో పిడుగుపాటుకు ఇద్దరు వ్యవసాయ మహిళా కూలీలు మృతి చెందారు. టకంపాడురోడ్డు వద్ద బుధవారం వరి పొలంలో పనిచేస్తున్న మహిళలపై పిడుగు పడడంతో వలపర్ల మరియమ్మ(45), షేక్ ముజాహిద(45) అక్కడికక్కడే చనిపోగా గాయపడిననీలంమాణిక్యమ్మనుఆస్పత్రికితరలి ంచారు.బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడుతూ వాయుగుండంగా మారింది. వాయుగుండం ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాల వైపు కదులుతూ మరింత బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.అల్పపీడనం నేపథ్యంలో ప్రకాశం, వైఎస్ఆర్ కడప, పొట్టిశ్రీరాములు నెల్లూరు, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పల్నాడు జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 35-55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో చెట్ల కింద, భారీ హోర్డింగ్స్ వద్ద ఉండరాదని సూచించింది.హోంమంత్రి అనిత సమీక్షబంగాళాఖాతంలో వాయుగుండం బలపడనున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. దక్షిణ కోస్తా, రాయలసీమలో అతి భారీ వర్షాల నేపథ్యంలో ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులతో హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. వాతావరణ పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక మెసేజ్‌లు పంపించాలని సూచించారు. సహాయకచర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ 24/7 అప్రమత్తమంగా ఉండాలన్నారు. ప్రజలకు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. భారీ వర్షాల ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. సహాయం కోసం24 గంటలు టోల్ ఫ్రీ నంబర్లు టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రజలు సురక్షిత భవనాల్లో ఉండాలని.. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయరాదని సూచించారు.

## శ్రీశైలంలో మొదలైన కార్తీక ఉత్సవాలు.. ఏర్పాట్లను పరిశీలించిన ఈవో



ప్రముఖ జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైలంలో బుధవారం కార్తీక మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. నవంబర్ 21 వరకు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా భక్తుల భక్తుల సౌకర్యాలను దృష్టిలో దేవస్థానం ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేసింది. ప్రముఖ జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైలంలో బుధవారం కార్తీక మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. నవంబర్ 21 వరకు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా భక్తుల భక్తుల సౌకర్యాలను దృష్టిలో దేవస్థానం ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా ఈవో ఎం శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. గంగాధర మండపం, పుష్కరణి, పాతాళగంగ తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ కార్తీక మాసంలో భక్తులు అధిక సంఖ్యలో పాతాళగంగలో పుణ్య స్నానాలు చేస్తారన్నరు. పాతాళగంగ పరిసరాలను, పాతాళగంగమెట్లను, ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తుండాలని పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు.ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన బారికేడ్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా దేవస్థానం గత ఈతగాళ్లను నియమించింది. అక్కడి పాతాళగంగ పరిసరాల్లో, మెట్ల వెంబడి అవసరం మేరకు మరిన్ని విద్యుద్దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. శౌచాలయాలను నిరంతరం పరిశుభ్రంగా ఉండేవిధంగా నిర్వహిస్తుండాలని సూచించారు. గంగాధర మండపం వద్ద నిర్వహించనున్న కోటి దీపోత్సవం ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు కోటీ దీపోత్సవానికి తగు ఏర్పాట్లు ఉండాలని చెప్పారు. పుష్కరణి, ప్రతీ సోమవారాలు, పౌర్ణమి రోజున జరిగే లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి కార్యక్రమాలకు పకడ్బందీ ఏర్పాట్ల చేయాలన్నారు. ఈవో వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరసింహారెడ్డి, సహాయ కార్య నిర్వహణాధికారి మల్లికార్జునరెడ్డి, శ్రీశైల ప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం..



ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ఎకనామిక్ అండ్ టెక్నాలజీ సమ్మిట్‌కు ఆహ్వానం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధిశాఖల మాజీ మంత్రి కే తారకరామారావుకు మరో అరుదైన గౌరవం దకింది. తెలంగాణను తీర్చిదిద్దినందుకే..శ్రీలంకలో గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాలని కేటీఆర్‌కు లేఖకొలంబోలో నవంబర్ 10-12 వరకు సదస్సు నిర్వహణహాజరుకానున్న వివిధ దేశాల ప్రతినిధులు, ప్రముఖులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమలు,పట్టణాభివృద్ధిశాఖల మాజీ మంత్రి కే తారకరామారావుక మరో అరుదైన గౌరవం దకింది. శ్రీలంక రాజధాని కొలంబోలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ఎకనామిక్ అండ్ టెక్నాలజీ సమ్మిట్ (జీఈటీఎస్-గెట్స్) 2025లో ఆయన కీలకోపన్యాసం చేసేందుకు ఆహ్వానం అందింది. నవంబర్ 10 నుంచి 12వ తేదీ వరకు శ్రీలంక కొలంబోలోని ది కింగ్స్ బరీ హోటల్‌లో ఈ సదస్సు జరగనున్నది. శ్రీలంక సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ తరఫున, గెట్స్ శ్రీలంక డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఏయూఎల్ఏ హిల్మీ ఈ ఆహ్వానాన్ని కేటీఆర్‌కు ప్రత్యేకంగా పంపారు. ఇన్నోవేషన్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై చర్చించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న విధాన రూపకర్తలు, పారిశ్రామికవేత్తలు, సాంకేతికరంగ ప్రతినిధులు, మేధావులు, ప్రముఖులను ఈ సదస్సుఒకేవేదికపైకి తీసుకురానున్నది.వర్ధమాన ఆర్థిక వ్యవస్థలకు ఆదర్శం తెలంగాణఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి రంగాల్లో తెలంగాణను భారతదేశంలోనేఅత్యంత శక్తివంతమైన కేంద్రంగా తీర్చిదిద్దడంలో కేటీఆర్ పోషించిన విశేష కృషిని, నాయకత్వాన్ని డాక్టర్ హిల్మీ తన లేఖలో కొనియాడారు. పెద్దఎత్తున పారిశ్రామిక,సాంకేతిక కార్యక్రమాలను కేసీఆర్ నడిపించిన విధానం, అనేక వర్ధమాన ఆర్థిక వ్యవస్థలకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కేటీఆర్ సమ్మిట్‌లో పాల్గొనడం వల్ల 'దక్షిణ ఆసియాలోని విధాన రూపకర్తలు, పారిశ్రామికవేత్తలు స్ఫూర్తి పొందుతారు' అని గెట్స్ సదస్సు కార్యదర్శి తెలిపారు. సాంకేతిక, ఆర్థికవృద్ధిలో భారతదేశం-శ్రీలంకసహకారాన్నిబలోపేతం చేయడానికి ఇది దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ స దస్సుకు వివిధ దేశాల నుంచి మంత్రులు, పెట్టుబడిదారులు, స్టార్టప్ ప్రతినిధులు, ఆవిష్కర్తలు హాజరవుతారని, సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థలను నిర్మించడంపై సుదీర్ఘ చర్చలు ఉంటాయని వెల్లడించారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే బల్క్‌డ్రగ్ పార్కును అడ్డుకుంటాం



ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఒకమాట, అధికారంలోకి వచ్చిన తరువాత మరో మాట్లాడటం టీడీపీకి అలవాటేనని వైసీపీ నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఒకమాట, అధికారంలోకి వచ్చిన తరువాత మరో మాట్లాడటం టీడీపీకి అలవాటేనని వైసీపీ నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. అనకాపల్లి జిల్లాలో బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న దీక్షలను బుధవారం వైసీపీ నాయకులు సందర్శించి మత్స్యకారులకు సంఘీభావం ప్రకటించారు.అనంతరం బొత్స మీడియాతో మాట్లాడారు. బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటును వైసీపీ అడ్డుకుంటుందని తెలిపారు. తాము పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకం కాదన్నారు. అయితే ప్రజల ప్రాణాలను హరించే పరిశ్రమలను వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. గతంలో మంత్రి అనిత ఎన్నికలకు ముందు బల్క్‌డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని చెప్పి, ఇప్పుడు దాని ఏర్పాటు ముందుండి నడిపిస్తున్నారని పేర్కొన్నారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు మత్స్యకారుల దీక్షా శిబిరాన్ని సందర్శించామని, త్వరలోనే దీక్ష శిబిరాన్ని జగన్ సందర్శిస్తారని వెల్లడించారు. సమస్యపై నిలదీస్తున్న ప్రజలపై ప్రభుత్వం పెడుతున్న కేసులను వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎత్తివేస్తామని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తామని తెలిపారు.

## ఎక్కడి వడ్లు అక్కడే.. కోతలొచ్చినా ప్రారంభంకాని కొనుగోళ్లు



కాంగ్రెస్ సర్కారు అలసత్వం మరోసారి రైతుల పాలిట శాపంగా మారింది. ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు మళ్లీ నష్టాల మూటే మిగలనుంది. కేంద్రాలనే కేటాయించని అధికారులుకాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లి ప్రైవేటుకు తెగనమ్ముకుంటున్న రైతులుమిల్లుల కేటాయింపులో మీనమేషాలుబోనస్ సొమ్ముకు ఎగనామం పెట్టేందుకే కొత్త ఎత్తుగడ అంటున్న అన్నదాతలు సన్నవడ్లపై బోనస్‌తో కలిసి క్వింటాకు 800 వరకు నష్టపోతున్నామని ఆవేదనకాంగ్రెస్ సర్కారు అలసత్వం మరోసారి రైతుల పాలిట శాపంగా మారింది. ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు మళ్లీ నష్టాల మూటే మిగలనుంది. వానకాలం కోతలు ఇప్పటికే మొదలైనా.. సర్కారు ఇంకా కొనుగోలు కేంద్రాలనే ఏర్పాటు చేయకపోవడంతో అన్నదాతల్లో అయోమయం నెలకొన్నది. ఈ నెల ఒకటి నుంచే కేంద్రాలను ప్రారంభిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. అత్యధిక ప్రాంతాల్లో నేటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనేలేదు. కొన్నిచోట్ల ఆర్భాటంగా రిబ్బన్ కట్‌చేసినా కొనుగోళ్లు మాత్రం చేపట్టడంలేదు. దీంతో పలుచోట్ల కేంద్రాల వద్ద రైతులు 20 రోజులుగా పడిగాపులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఆయా కేంద్రాలకు మిల్లులు అలాట్‌మెంట్ చేయడంలో అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది. ఈ సమస్యపై జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు కనీసం సమీక్షలు చేసిన పాపాన పోలేదు. మరోవైపు వర్షాలొస్తాయని వాతావారణ శాఖ హెచ్చరికలు చేస్తున్న తరుణంలో అన్నదాతల్లో ఆందోళన నెలకొన్నది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి ఏర్పడింది. బోనస్‌కు ఎగనామం పెట్టేందుకే కొనుగోలు కేంద్రాల ప్రారంభ విషయంలో కాంగ్రెస్ సర్కారు అలసత్వం చూపుతున్నదన్న విమర్శలు రైతుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.అడుగడుగునా ప్రణాళికాలోపంకరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలు కలిపి ఈ సీజన్‌లో 19.27 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అందుకోసం మొత్తం 1,314 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఇప్పటివరకు కేవలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేళ్లపై లెక్కపెట్టే స్థాయిలోనే కేంద్రాలను ప్రారంభించారు. మిగతా జిల్లాల్లో ఒక్కటీ ప్రారంభం కాలేదు. కానీ, ఆయా జిల్లాల్లో ఇప్పటికే దాదాపు 2,000 మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కేంద్రాల వద్దకు వచ్చి ఉన్నట్టు అధికారులే అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కోతలు వేగవంతం కావడంతో వారంలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నది. కానీ, నేటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకాక అన్నదాతలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.ప్రైవేట్ వ్యాపారులకు తెగనమ్ముకుంటున్న రైతులునిబంధనల ప్రకారం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2,389 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. వీటిని ఐకేపీ, లేదా ప్రాథమిక సహకార సంఘాలు, మెప్మా కేంద్రాల్లో విక్రయించినట్టు నమోదైతే సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 చొప్పున సర్కారు బోనస్ ఇవ్వాల్సి ఉంటుంది. అంటే దాదాపుగా ఏ గ్రేడ్ ధాన్యం ఒక క్వింటాలుకు రైతుకు బోనస్‌తో కలిపి రూ.2,889 చెందాల్సి ఉంటుంది. కానీ, కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకాక, ఎన్నిరోజులు పడిగావులు పడాల్సి వస్తుందోనన్న ఆందోళన, వర్షాలొస్తాయన్న వాతావారణ శాఖ హెచ్చరికలతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న ప్రైవేటు వ్యాపారులు.. ఆయా ప్రాంతాలను బట్టి క్వింటాకు రూ.1,750 నుంచి 1,900 వరకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఒక్కో రైతు భారీగా నష్టపోవాల్సిన దుస్థితి ఏర్పడుతున్నది. ఇంత జరుగుతున్నా కొనుగోలు చేసి రైతుకు మద్దతు ధర, బోనస్ ఇస్తామన్న ధీమాను కల్పించడంలో పాలకులు, అధికారులు విఫలమవుతున్నారు.జాడలేని మంత్రులు, అధికారులురాష్ట్రవ్యాప్తంగా రైతుల అవస్థలు, కొనుగోళ్ల అంశంపై ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు కనీసం సమీక్షలే జరపలేదని తెలుస్తున్నది. అధికారులు కూడా కనీసం పట్టించుకోవడం లేదని రైతులే గగ్గోలు పెడుతున్నారు. మార్కెట్‌లో అమ్మకానికి ధాన్యం తెచ్చిన రైతులను పట్టించుకునే మళ్లీ వాటిని నిత్యం ఆరబోస్తూ అవస్థలు పడుతున్నాడు. ఇది కేవలం కటం లచ్చయ్య రైతు వ్యథ మాత్రమే కాదు. ఇప్పటికే ఈ యార్డుకు దాదాపు 70 మందికి పైగా రైతులు ధాన్యం తెచ్చి కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. అయినా ఇక్కడ సెంటర్‌ను ఐకేపీకి ఇస్తారా? లేక పీఏసీఎస్‌కు కేటాయిస్తారో నేటివరకు నిర్ధారించలేదు.ధాన్యం తెస్తే కొంటలేరు!మాది రుక్మాపూర్ గ్రామం. మూడెకరాల్లో వరి వేసిన. మా ఊరిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడంతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌కు 3 రోజుల క్రితం అమ్మకానికి వరి ధాన్యం తెచ్చినం. ఇక్కడ కూడా ధాన్యం కొంటలేరు. మబ్బులు చూస్తే భయం అవుతున్నది. ఇక్కడి అధికారులను అడిగితే ఇంకో రెండు రోజుల్లో ప్రారంభించి కొంటామని అంటున్నారు. కొనుగోలు కేంద్రం త్వరగా ప్రారంభించి మాకు మద్దతు ధర ఇవ్వాలి.

# రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా ఆరోగ్యానికి బూస్ట్, జుట్టు, చర్మం అందం రెట్టింపు





సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటీషియన్లు. రోజ్మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు.

**1 / 5**

రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది.

**2 / 5**

ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి.

**3 / 5**

ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది.

4 / 5

రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది



## ఉదయాన్నే ఈ 3 లక్షణాలు కనిపిస్తున్నాయా..?

# వామ్మో.. పెను ప్రమాదంలో పడుతున్నట్లే..

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం అనేది ఒక సాధారణ సమస్య.. అయితే దాని లక్షణాలు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, నడుము దిగువ భాగంలో లేదా పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, అవరోధం, వాంతులు, వికారం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో, దాని కొన్ని లక్షణాలు ఉదయం కూడా కనిపిస్తాయి, వీటిని పొరపాటున కూడా విస్మరించకూడదు. శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. ఇవి ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా శరీరం నుండి విషాన్ని తొలగించడంలో మూత్రపిండాలు సహాయపడతాయి. కానీ కొన్నిసార్లు కొన్ని రసాయనాలు పేరుకుపోవడం వల్ల, చిన్న స్ఫటికాలు ఏర్పడటం.. అంటే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.. ఇది చాలా తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. మూత్రపిండాలలో రాయి ఉన్నప్పుడు, దాని లక్షణాలు మన శరీరంపై కనిపిస్తాయి. ముఖ్యంగా ఉదయం, మన శరీరం మూత్రపిండాల్లో రాళ్లకు సంబంధించిన అనేక లక్షణాలను చూపుతుంది. అయితే.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే.. ఉదయం పూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఎక్కువగా కనిపించే 3 లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..


### ఉదయం నిద్ర లేచినప్పుడు తీవ్రమైన వెన్ను నొప్పి లేదా నడుము నొప్పి..

మూత్రపిండాల్లో రాళ్లకు అత్యంత సాధారణమైన.. ప్రారంభ లక్షణం నడుము లేదా వీపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు, కుడి లేదా ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది.. కొన్నిసార్లు ఇది కడుపు నుంచి తొడల వరకు వ్యాపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఈ నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది, ఎందుకంటే ఉదయం శరీరం చాలా సేపు ఒకే స్థితిలో ఉంటుంది.. మూత్రాశయం నిండి ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎంతగా అంటే ఆ వ్యక్తికి త్వరగా ఉపశమనం లభించదు..

### ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం అనిపించవచ్చు. మూత్రపిండాల్లో రాయి మూత్ర నాళంలో ఇరుక్కుపోయినప్పుడు ఇది జరుగుతుంది. దీనివల్ల మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు తీవ్రమైన మంట, అడపాదడపా మూత్ర విసర్జన లేదా మూత్రాశయాన్ని పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు మూత్రంలో స్వల్ప రక్తం లేదా దుర్వాసన రావచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్ కూడా రావచ్చు. మీరు రోజూ ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

### వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించడం




ఉదయం, కిడ్నీలో రాళ్ల కారణంగా వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించవచ్చు. కిడ్నీలో రాళ్లు శరీర డీటాక్స్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.. దీని కారణంగా ఉదయం నిద్రలేచిన వెంటనే వాంతులు లేదా వికారం అనిపిస్తుంది. ఇది సాధారణంగా నొప్పి లేదా ఇతర లక్షణాలతో జరుగుతుంది. చాలా మందికి శరీరంలో తల తిరగడం, అలసట, భారంగా అనిపించవచ్చు.

### ఇలా అనిపిస్తే ఏమి చేయాలి..

ఇది సాధారణమే కావచ్చు. కానీ మీరు తెల్లవారుజామున 2 నుండి 3 రోజులు నిరంతరం అలాంటి లక్షణాలను చూస్తుంటే, దానిని విస్మరించవద్దు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోండి. వారు చెప్పిన సలహాలు సూచనలను పాటించండి..

# థైరాయిడ్ రోగులు తప్పక తీసుకోవల్సిన ఆహారాలు ఇవే..!




థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది 6 ఆహారాలు తప్పక తీసుకోవాలి..

### థైరాయిడ్ ఉన్నవారు ఏమి తినాలి?

**సాల్టెడ్ నట్స్**

బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు.

థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది.. థైరాయిడ్.. ఇదొక ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్య. సకాలంలో గుర్తిస్తే వైద్యపరంగా చికిత్స చేయవచ్చు. కానీ ఆలసత్వం చేస్తే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం లేకపోలేదు. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి.

**కాల్చిన చేపలు**

చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. రోడ్డు ఇంజనీర్ అరెస్ట్! స్టార్టప్ కంపెనీలో %జనూ%గా 'శునకం' నియామకం.. సీటు కూడా కావాలట!

**పాల ఉత్పత్తులు**

పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.

**గుడ్లుజి**

గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డను తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.

**క్యాబేజీ, బ్రోకలీ**

బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, చైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**పండ్లు**

థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం. దీనితో పాటు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# చికెన్ బిర్యానీ ఇష్టమా.. లేజీ గర్ల్ రెసిపీని ట్రై చేయండి.. తక్కువ సమయంలోనే రెడీ..



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే తయారవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు . కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ రుచికరమైన బిర్యానీని ఆస్వాదించవచ్చు వంటగదిలో గంటల తరబడి గడపడం ఇష్టపడని వారిలో మీరు కూడా ఒకరా? అయినా సరే బిర్యానీ తినడం అంటే ఇష్టమా.. అయితే ఇది మీ కోసమే.. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే సిద్ధమవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ టేస్టీ టేస్టీ బిర్యనీని హ్యాపీగా ఆస్వాదించవచ్చు. ఈ వైరల్ అవుతున్న వీడియో ప్రకారం ఈ చికెన్ బిర్యానీ రెసిపీ ఆరుగురికి సరిపోతుంది. కనుక బిర్యానీ తినాలనిపిస్తే ఈ చికెన్ బిర్యనీని ట్రై చేయండి.. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఈ బిర్యానీ రుచిని ఆనందించండి.

### చికెన్ బిర్యానీకి కావలసిన పదార్థాలు:

చికెన్ బ్రెస్ట్- 2 వర్కింగ్ ఉమెన్ కోసమే ఈ సింపుల్ టిప్స్ .. ఈజీగా వంట చేసుకోండి.. లేటుగా అయినా లేటెస్ట్‌గా.. అరుదైన ఆ అతిధులను చూసేందుకు క్యూ..! ఎక్కువ సేపు కూర్చుంటున్నారా ఎన్ని వ్యాధులకు వెల్కమ్ చెబుతున్నారా ఈ యోగాసనాలతో వెర్టిగో (తలతిరగడం) సమస్యకు చెక్ పెట్టండి.. బాస్మతి బియ్యం- 3 కప్పులు బంగాళాదుంప- 2 టమోటా- 2 అల్లం-వెల్లుల్లి పేస్ట్- 1 టేబుల్ స్పూన పచ్చి మిరపకాయలు- 5 బిర్యానీ మసాలా (మీకు నచ్చినది)- 1 ప్యాకెట ఉప్పు- రుచికి సరిపడా కారం- 1 స్పూన్ పసుపు 1/2 స్పూన్ దాల్చిన చెక్క- కొంచెం యాలకులు- 4 వెన్న- 1 టేబుల్ స్పూన పెరుగు- 2 టేబుల్ స్పూన్ పుదీనా- కొంచెం కొత్తిమీర- కట్ట వేయించిన ఉల్లిపాయలు- 1 కప్పు మసాలా దినుసులు- 1 టేబుల్ స్పూన్ బిర్యానీ ఆకు- 1

### తయారీ విధానం:

1. ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువుగా కోసి.. అవి క్రిస్పీగా, ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోండి.
2. ఇప్పుడు బియ్యాన్ని శుభ్రంగా కడిగి.. మసాలా దినులుసులు, బిర్యానీ ఆకు వేసి నానబెట్టండి. తర్వాత చికెన్ బ్రెస్ట్, బంగాళాదుంపలు ,టమోటాలను ముక్కలుగా కోయండి.
3. మందపాటి పాన్ తీసుకుని స్టవ్ మీద పెట్టి దానిపై నూనె రాసి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మిరపకాయలు వేసి, టమోటాలు వేసి మెత్తబడే వరకు వేయించాలి.
4. ఇప్పుడు చికెన్, బంగాళాదుంపలు, పెరుగు, బిర్యానీ మసాలా, సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి బాగా కలిపి కనీసం 15 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వలన పదార్థాలు పూర్తిగా కలిసిపోతాయి.
5. ఇప్పుడు మరిగించిన బియ్యం మీద బిర్యానీ మసాలా చల్లి వేడి నీరు పోసి బియ్యం 80 శాతం ఉడికిన తర్వాత దింపేయ్యండి.
6. ఇప్పుడు పాన్ లో చికెన్ టొమాటో మసాలా మిశ్రమం వేసి పచ్చి మిరపకాయలు, వేయించిన ఉల్లిపాయల ముక్కలు చల్లి.. పైన ఉడికించిన అన్నం వేయండి.
7. ఆపై ఈ మిశ్రమంపై బిర్యానీ మసాలా, ఫుడ్ కలర్, వెన్న మిశ్రమాన్ని వేసి దానిమీద బటర్ పేపర్ వేసి కవర్ చేయండి. దాదాపు 15 నిమిషాలు ఉడికించండి. అంతే సింపుల్ గా చికెన్ బిర్యానీ రెడీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా యూజర్స్ ని ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. ముఖ్యంగా బిర్యానీ లవర్స్ ని తెగ ఆకట్టుకుంటుంది

# మీరూ మామిడి పండు తిన్నాక టెంక పడేస్తున్నారా? ఆగండాగండీ..




పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ మామిడి పండ్లు తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. మామిడి పండ్లలో రాజు. పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ దీన్ని తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మామిడి పండు విత్తనాలను ఆరోగ్యానికి ప్రభావవంతమైన మూలికగా భావిస్తున్నారు. ఆరోగ్యానికి ఈ విత్తనాలు ఎలా ఉపయోగపడతాయో ఇక్కడ తెలుసుకుందాం.. మనం సాధారణంగా మామిడి గుజ్జును తినేసి, దాని టెంకను పారేస్తాం. కానీ దాని నుంచి తయారుచేసిన పొడికి చాలా వ్యాధులను నయం చేసే శక్తి ఉందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే వీటిని చెత్తబుట్టలో వేసే ముందు కాస్త ఆలోచించడం మంచిది. మామిడి పండు లోపల ఉండే విత్తనం ఎండబెట్టి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది. మామిడి పొడిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది మధుమేహంతో బాధపడేవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మామిడి పొడిలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వైరస్లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. మామిడి పొడిలోని క్రియాశీల సమ్మేళనాలు కాలేయాన్ని శుభ్రపరుస్తాయి. దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫలితంగా కాలేయం మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. వ్యర్థాలను సులభంగా తొలగిస్తుంది. మామిడి పొడిలో కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ఖనిజాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఈ పొడి పిల్లలతో పాటు పెద్దల అభివృద్ధికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పొడి శరీరంలో మంటను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటుందని పరిశోధనల్లో తేలింది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి మామిడి విత్తనాల పొడి ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పొడిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఈ పొడిలోని ఫైబర్ కంటెంట్ అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మామిడి పొడి నుంచి తీసిన నూనె చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఇది పొడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందులో తేనె లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా ఉంటుంది.

### మామిడి పొడిని ఎలా తయారు చేయాలంటే?

మామిడి గింజలను ఎండలో బాగా ఎండబెట్టాలి. తరువాత వాటిని మిక్సీలో పొడిగా చేసుకోవాలి. తరువాత ఈ పొడిని టీలో కలిపి ప్రతిరోజూ తాగవచ్చు. లేదా స్మూతీలు, జ్యూస్‌లలోనూ చేర్చుకోవచ్చు. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది

# రుచిగా ఉంటుందని మీరూ ఫ్రైలు ఇలా చేస్తున్నారా? ఈ పొరబాటు గుండెపోటుకు రహదారి..



కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేసే అలవాటు మనలో చాలా మందికి ఉంటుంది. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు.. చాలా మంది ఇళ్లలో రకరకాల కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేస్తుంటారు. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు. అయితే ఈ అలవాటు అంత మంచిది కాదని నిపుణులు అంటున్నారు. తరచూ ఇలా వంట నూనెల విషయంలో చేసే పొరబాట్లు శరీరంలో వివిధ సమస్యలకు కారణం అవుతాయట. ముఖ్యంగా గుండె జబ్బుల సమస్యలు అధికమవుతాయని హెచ్చరిస్తున్నారు. కూరగాయలను ఏ నూనెలో వేయించాలో తెలుసుకోవాలి. రుచి కోసం చేసే పొరబాట్లు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో నిపుణుల మాటల్లో మీ కోసం.. ఆరోగ్యానికి ఎటువంటి హాని కలిగించకుండా ఏ నూనె వాడాలి? కూరగాయలను ఎలా వేయించాలి? వంటి విషయాల గురించి నిపుణులు ఏం చెబుతున్నారంటే.. వంటలో ఆవాల నూనె లేదంటే నువ్వుల నూనెను వినియోగించడం సురక్షితమని చెబుతున్నారు. ఈ నూనెలు తక్కువ మొత్తంలో ఉపయోగించడం వల్ల శరీరానికి ఎటువంటి హాని జరగదు. అయితే కూరగాయలు వేయించేటప్పుడు, వాటిని నెయ్యితో వేయించడానికి ప్రయత్నించాలి. పప్పులను వేయించడానికి కూడా, నూనెకు బదులుగా నెయ్యిని వాడటం మంచిది. ఇది శరీరంలో ఒమేగా 3, ఒమేగా 6 సమతుల్యతను కాపాడుతుంది. శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

# భారీగా తగ్గిన బంగారం ధర
# ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన బంగారం,

**హైదరాబాద్‌లో తులం రూ.1,15,000**

**ఒక్కరోజే రూ.4 నుంచి 5 వేలు క్షీణత**

**క్రమేణా పడిపోతున్న వెండి రేటు**

**కిలో రూ.1.65 లక్షలకు పతనం**



వెండి ధరలు.. అంతే వేగంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత వారం ఆల్‌టైమ్ హై రికార్డులతో పరుగులు పెట్టిన రేట్లు.. ఇప్పుడు రివర్స్ గేర్ తీసుకున్నాయి. ఈ క్రమంలోనే దాదాపు వారం రోజుల్లో తులం పసిడి విలువ రూ.10 వేలదాకా, కిలో వెండి రూ.20 వేలవరకు క్షీణించాయి. ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన బంగారం, వెండి ధరలు.. అంతే వేగంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత వారం ఆల్‌టైమ్ హై రికార్డులతో పరుగులు పెట్టిన రేట్లు.. ఇప్పుడు రివర్స్ గేర్ తీసుకున్నాయి. ఈ క్రమంలోనే దాదాపు వారం రోజుల్లో తులం పసిడి విలువ రూ.10 వేలదాకా, కిలో వెండి రూ.20 వేలవరకు క్షీణించాయి.బుధవారం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) గోల్డ్ రేటు రూ.1,25,000 నుంచి రూ.1,26,000 మధ్య ఉన్నది. మంగళవారంతో పోల్చితే రూ.4,000 నుంచి రూ.5,000 దిగొచ్చింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) పుత్తడి ధర రూ.1,15,000 నుంచి రూ.1,16,000 పలికింది. ఒక్కరోజులో రూ.4,000 నుంచి 5,000 క్షీణించినట్టు స్థానిక మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. ఇక కిలో వెండి ధర రూ.1,65,000గా నమోదైంది. ఈ ఒక్కరోజే రూ.7,000 దిగిరావడం గమనార్హం. నిజానికి దేశీయ స్పాట్ మార్కెట్‌లో ఈ నెల 17న 24 క్యారెట్ తులం బంగారం ధర మునుపెన్నడూ లేనివిధంగా రూ.1,34,800గా ఉన్నది. అలాగే 14న కిలో వెండి రూ.1,85,000 పలికింది.వేచిచూసే ధోరణిలోకి..ఇన్నాళ్లూ పెరుగుతూపోయిన ధరలు.. ఇప్పుడు క్రమేణా తగ్గుముఖం పడుతుండటంతో కొనుగోలుదారులు వేచిచూసే ధోరణిని అనుసరిస్తున్నారు. అయితే ప్రస్తుత పండుగ సీజన్‌తోపాటు పెండ్లిళ్ల సీజన్ దృష్ట్యా అవసరం ఉన్నంత మేరకే కొనడానికి ముందుకొస్తున్నారని వ్యాపారులు చెప్తున్నారు. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ వాల్యూ రూ.55 వేలు ఎగబాకింది. ఇక కిలో వెండి రేటు ఏకంగారెట్టింపునకు పైగా ఎగసింది. గత ఏడాది ఆఖర్లో తులం బంగారం రూ.78,950గా, కిలో వెండి రూ.89,700గా ఉన్నాయి మరి. దీంతోముందు మరింతగా ధరలు దిగివస్తాయన్నఆశాభావంతో కస్టమర్లు తమ కొనుగోళ్లను ఇప్పటికైతే వాయిదానేవేసుకుంటున్నారని జ్యుయెల్లర్స్ ప్రస్తుత వ్యాపార సరళిని వివరిస్తున్నారు.ఈసారిధనత్రయోదశి (ధంతేరాస్) అమ్మకాలు కూడా అంతంతమాత్రంగానే జరిగినట్టు దేశవ్యాప్తంగా ఉన్న జ్యుయెల్లర్స్ చెప్తున్న సంగతి విదితమే. అధిక ధరల కారణంగా విక్రయాలు తగ్గినట్టు నగల వర్తకులు అంటున్నారు.ఇదీ సంగతి..దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా దిగిరావడం వెనుక అంతర్జాతీయ కారణాలే కనిపిస్తున్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 4,109.19 డాలర్లుగా ఉన్నది. సోమవారం ట్రేడింగ్‌లో ఆల్‌టైమ్ హైని తాకుతూ 4,381.21 డాలర్లు పలికిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం 2020 ఆగస్టు నుంచి గమనిస్తే ఎప్పుడూ లేనంతగా ఏకంగా 5 శాతానికిపైగా ధరలు పతనమైయ్యాయి. బుధవారం ఆ క్షీణత కొనసాగింది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఒక్కసారిగా భయాందోళనలకు గురై లాభాల స్వీకరణకు దిగుతున్నారు. దీంతో డిమాండ్ తగ్గి ధరలు ఇంకా పడిపోతున్నాయని మార్కెట్ నిపుణులు ప్రస్తుత ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు. అలాగే అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.భారత్‌తోనూ అగ్రరాజ్యం ట్రేడ్ డీల్ దిశగా వెళ్తున్నది. ఫలితంగా భారత్, చైనాలపై డొనాల్డ్ ట్రంప్ వేసిన సుంకాలు 35 శాతం మేర తగ్గుముఖం పట్టవచ్చన్న అంచనాలు మార్కెట్‌లో నెలకొన్నాయి. ఇవి సహజంగానే గోల్డ్‌కున్న డిమాండ్‌ను అమాంతం తగ్గించేశాయి. కాగా, అమెరికా ద్రవ్యోల్బణం గణాంకాలు, వడ్డీరేట్లపై ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయాలు మదుపరులకు రుచించకపోతే గోల్డ్, సిల్వర్‌పై పెట్టుబడుల ఉపసంహరణలు మరింత దిగజారే వీలున్నట్టు మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు, ముఖ్యంగా ఆయా దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు శాంతిస్తే.. పసిడి ధరలు పెద్ద ఎత్తునే దిగివస్తాయన్న అంచనాలు ఇప్పుడు వినిపిస్తున్నాయి.880 మెట్రిక్ టన్నులకు..ఆర్బీఐ వద్దనున్న బంగారం నిల్వలు 880 మెట్రిక్ టన్నులను దాటిపోయాయి. 2025-26 ప్రథమార్ధం ముగింపు (ఈ ఏడాది సెప్టెంబర్ 30)కల్లా 880.18 టన్నులుగా ఉన్నట్టు ఆర్బీఐ తాజా గణాంకాలు చెప్తున్నాయి. సెప్టెంబర్ 26 నాటికి ఈ పసిడి విలువ 95 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు అంచనా. గత నెల చివరి వారంలో పుత్తడి నిల్వలు 0.2 మెట్రిక్ టన్నులు పెరిగినట్టు సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ఇక ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్‌లో ఆర్బీఐ 600 కిలోల బంగారం కొన్నది. కాగా, ఈ ఏడాది మార్చి 31న ఆర్బీఐ వద్దనున్న పసిడి నిల్వలు 879.58 టన్నులు. గత ఆర్థిక సంవత్సరం ఆర్బీఐ 54.13 మెట్రిక్ టన్నుల గోల్డ్‌ను కొనుగోలు చేసింది. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితుల నడుమ బంగారానికి డిమాండ్ పెరుగుతుండగా, మదుపరులు దీన్ని సురక్షిత పెట్టుబడి సాధనంగా భావిస్తున్నారు. భారత్ సహా అన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులూ గోల్డ్ రిజర్వ్‌లను పెంచుకుంటున్నాయి. నేటి భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల వల్ల అనుకోని ఒడిదొడుకులు సంభవిస్తే.. దేశ ఆర్థిక వ్యవస్థకు రక్షణ కవచంగా ఈ రిజర్వులు ఉంటాయన్నది బ్యాంకర్ల నమ్మకం.

## యూకో బ్యాంక్ మరో 150 శాఖలు




ప్రభుత్వరంగ సంస్థ యూకో బ్యాంక్ విస్తరణ బాటపట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా కొత్తగా 150 శాఖలను ప్రారంభించనున్నట్టు బ్యాంక్ ఎండీ, సీఈవో అశ్వాని కుమార్ తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3,322 శాఖలు ఉండగా, వచ్చే మార్చి నాటికి ఈ సంఖ్య 3,472కి చేరుకోనున్నట్టు చెప్పారు. క్టోబర్ 22: ప్రభుత్వరంగ సంస్థ యూకో బ్యాంక్ విస్తరణ బాటపట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా కొత్తగా 150 శాఖలను ప్రారంభించనున్నట్టు బ్యాంక్ ఎండీ, సీఈవో అశ్వాని కుమార్ తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3,322 శాఖలు ఉండగా, వచ్చే మార్చి నాటికి ఈ సంఖ్య 3,472కి చేరుకోనున్నట్టు చెప్పారు.ందుకోసం భారీగా ఉద్యోగులను నియమించుకోనున్నట్టు, వీరిలో ఐటీ, డిజిటల్, సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన వారు కూడా ఉండనున్నట్టు తెలిపారు. సెప్టెంబర్ చివరినాటికి బ్యాంక్‌లో 21,266 మంది సిబ్బంది ఉండగా, వీరిలో 70 శాతం మంది సరాసరి వయస్సు 70 ఏండ్ల కంటే తక్కువగా ఉందన్నారు. గడిచిన త్రైమాసికంలో బ్యాంక్ రూ.7,421 కోట్ల ఆదాయంపై రూ.620కోట్ల నికర లాభాన్ని గడించింది.

## ఇండియన్ రూపీకి రిజర్వ్ బ్యాంక్ అండ.. రూపాయి బలోపేతం కోసం భారీగా చర్యలు




అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయి (%×అఎఖుఅ తీబజూవవ%) కి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది.ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది.జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది.దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి.అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

# కృత్రిమ మేధస్సుకు పట్టం కృత్రిమ మేధస్సు ప్రస్తుతం నిరుద్యోగులకు ఒక వరంలా మారింది.



అందిస్తున్నఇండీడ్‌తన నివేదికలోనూ ఇదే విషయాన్ని స్పష్టంచేసింది. ఏఐ ప్రతిభకలిగినవారికిభారీడిమాండ్ె ఎప్టెంబర్‌లో 12 శాతం వరకు పెరిగినఉద్యోగావకాశాలు కృత్రిమ మేధస్సు ప్రస్తుతం నిరుద్యోగులకు ఒక వరంలా మారింది. ఈ ఏఐ టెక్నాలజీనిఅందిపుచ్చుకుంటు న్నవారికిభారత్‌తోపాటు విదేశా ల్లోనూ భారీగాఉద్యోగఅవకాశాలు లభిస్తున్నాయి. ఈ నైపుణ్యం కలిగిన వారిని టెక్నాలజీసంస్థలతోపాటుఐటీ కంపెనీలు ఎగరేసుకొని పోతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. తాజాగా

ఈ ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నవారికి భారత్‌తోపాటు విదేశాల్లోనూ భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. ఈ నైపుణ్యం కలిగిన వారిని టెక్నాలజీ సంస్థలతోపాటు ఐటీ కంపెనీలు ఎగరేసుకొని పోతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. తాజాగా ప్రముఖ హైరింగ్ ప్లాట్‌ఫాం సేవలు ప్రముఖ హైరింగ్ ప్లాట్‌ఫాం సేవలు అందిస్తున్న ఇండీడ్ తన నివేదికలోనూ ఇదే విషయాన్ని స్పష్టంచేసింది.ఈ నైపుణ్యతతో కూడిన ఉద్యోగ అవకాశాలు గత నెల చివరినాటికి 11.7 శాతానికి ఎగబాకాయని వెల్లడించింది. గతేడాది సెప్టెంబర్‌లో 8.2 శాతంగా ఉన్న అవకాశాలు..మూడు నెలల క్రితం వరకు 10.6 శాతంగా నమోదయ్యాయి. నూతన టెక్నాలజీ సేవలను అందిపుచ్చుకోవడంలో భాగంగా దేశీయ ఐటీ సంస్థలు ఈ ఏఐ నైపుణ్యం కలిగిన వారికి పెద్దపీట వేస్తున్నాయని ఏపీఏసీ సీనియర్ ఎకనమిస్ట్ కాల్లమ్ పికేరింగ్ తెలిపారు. భారత్‌తోపాటు సింగపూర్‌లో ఏఐ టెక్నాలజీ ఆధారిత ఉద్యోగాలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా టెక్నాలజీ రంగంలో ఏఐ సంబంధిత పోస్టులకు పెద్దపీట వేస్తున్నట్టు చెప్పారు. రంగాలవారీగా చూస్తే డాటా అండ్ అనలిస్ట్‌కు సంబంధించి 39 శాతం ఉద్యోగ ప్రకటనల్లో ఏఐ స్కిల్స్‌ను వినియోగిస్తున్నారు. అలాగే సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్(23 శాతం), బీమా(18 శాతం), సైంటిఫిక్ రీసర్చ్(17 శాతం), ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్(17 శాతం), మెకానికల్ ఇంజినీరింగ్(11 శాతం), ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్(9.2 శాతం) వినియోగిస్తున్నారు.తగ్గిన నియామకాలుభారత్‌లో క్రమంగా ఉద్యోగ నియామకాలు తగ్గుతూ వస్తున్నాయి. గడిచిన ఆరు నెలలుగా తగ్గుతూ వచ్చిన రిక్రూట్‌మెంట్లు సెప్టెంబర్ నెలలోనూ 0.8 శాతం తగ్గాయని ఇండీడ్ వెల్లడించింది. మారుతున్న కాలానికి అనుగుణంగా అధికారిక పనులు జరుగుతుండటం, కరోనా తర్వాత మందగమనం సమయంలో భారత్‌లో ఉద్యోగ అవకాశాలు మార్కెట్‌ల కంటే బలంగా ఉండటానికి ఈ పరివర్తన కూడా ఒక కారణమని విశ్లేషించింది.


# భారత్‌లో దీపావళి పటాకుల మోత.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో మూడు రోజుల బాంబు దాడులకు సమానం..!

దీపావళి రోజున దేశవ్యాప్తంగా పటాకుల మోత మోగింది. చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ రోడ్లపైకి వచ్చి బాంబులు కాల్చారు. యావత్ దేశవ్యాప్తంగా దీపావళి ఒకేరోజున 62వేల టన్నుల మందుగుండు సామగ్రిని ఉపయోగించారు. పర్యావరణ సంస్థ ఎనర్జీ అండ్ క్లైమేట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా పేర్కొంది. దీపావళి రోజున దేశవ్యాప్తంగా పటాకుల మోత మోగింది. చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ రోడ్లపైకి వచ్చి బాంబులు కాల్చారు. యావత్ దేశవ్యాప్తంగా దీపావళి ఒకేరోజున 62వేల టన్నుల మందుగుండు సామగ్రిని ఉపయోగించారు. పర్యావరణ సంస్థ ఎనర్జీ అండ్ క్లైమేట్ ఇంటెలిజెన్స్ యూనిట సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోం డేటా పేర్కొంది. గతేడాది పోలిస్తే దాదాపు 13శాతం ఎక్కువగా ఉందని తెలిపింది. రష్యా-క్రెయిన్ యుద్ధంతో పోలిస్తే ఒకే దీపావళి రోజు రాత్రి కాల్చిన మందుగుండు సామగ్రి.. ఆ యుద్ధంలో మూడురోజులు ఉపయోగించిన బాంబులకు సమానం.ప్రపంచ పర్యావరణ సంస్థ ఎనర్జీ అండ్ క్లైమేట్ ఇంటెలిజెన్స్ యూనిట్ ప్రకారం.. వివిధ జాతీయ, అంతర్జాతీయ అంచనాలు దీపావళికి గన్‌పౌడర్ వినియోగం అపూర్వమైందని సూచిస్తున్నాయి. ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ డేటా ఆధారంగా బాణాసంచ తయారీలో మాత్రమే ఉపయోగించిన గన్‌పౌడర్ మొత్తం 62వేల టన్నులుగా అంచనా. ఢిల్లీ ఎన్‌సీఆర్, ముంబయి, చెన్నై, జైపూర్ సహా 12 కీలక నగరాలను కవర్ చేస్తూ ఈసీఐయూ జరిపిన సర్వేలో



61,500 నుంచి 63వేల టన్నుల వరకు పేలుడు పదార్థాలు ఉపయోగించినట్లుగా పేర్కొంది. ఇదిలా ఉండగా.. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్‌నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (%చీజుజు=×%) ప్రాథమిక రసాయన డేటా ఆధారంగా ఈ సంఖ్యను దాదాపు 59వేల టన్నులు. సగటున దీపావళి సందర్భంగా దాదాపు 62వేలు టన్నుల గన్‌పౌడర్‌ను కాల్చారు. ఈ గణాంకాలు పూర్తి వివరాలు నవంబర్‌లో వెల్లడవనున్నాయి.స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట రాయల్ యునైటెడ్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ రంగంలో రోజుకు సగటున 20వేల నుంచి 21వేల టన్నుల పేలుడు పదార్థాలు ఉపయోగిస్తున్నారు. భారత్‌లో దీపావళి ఒకే రోజున కాల్చిన గన్‌పౌడర్ మొత్తం దాదాపు మూడు రోజుల యుద్ధంలో బాబు దాడులకు ఉపయోగించిన దానితో సమానం. దీని అర్థం దీపావళి వేడుకలు ఒకే రాత్రి యుద్ధంలో మొత్తం గన్‌పౌడర్ వినియోగం కంటే దాదాపు మూడు రెట్లు (295శాతం) ఎక్కువ. ఈసీఐయూ అంచనా ప్రకారం.. రసాయనికంగా దీపావళి టపాసులు, యుద్ధంలో మందుగుండుకు చాలా లోకి ఉంటుంది. రెండింట్లో అధిక ఉష్ణోగ్రత, మెటల్ సమ్మేళనాలు ఉండడంతో పాటు విష వాయువులను విడుదల చేస్తాయి.బాణాసంచా ద్వారా ఉత్పత్తి అయ్యే సగటు ఉష్ణోగ్రత 1,400 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటుంది. అయితే, ఫిరంగులు, బాంబుల పేలుళ్లతో 2,800 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతను ఉత్పత్తి అవుతుంది. దీపావళి రాత్రి వాతావరణంలోకి 4.2 లక్షల టన్నుల కార్బన్ డయాక్సైడ్ విడుదలైంది. అయితే సగటున యుద్ధంలో రోజుకు 1.9 లక్షల టన్నులు విడుదలవుతాయి. దీపావళి బాణాసంచా నుంచి వెలువడే పొగ సగటున 36 నుంచి 48 గంటల పాటు వాతావరణంలో ఉంటుంది. అయితే, గత సంవత్సరం ఢిల్లీ ఎన్‌సీఆర్, కాన్పూర్, జైపూర్ వంటి జనసాంద్రత కలిగిన నగరాల్లో దాని ప్రభావం మూడురోజుల పాటు ఉన్నది. ఈ పొగలో ఉండే సూక్ష్మ కణాలు (%ావీ 2.5, ావీ% 10), సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ గాలిలోని తేమతో కలిసి పొగమంచును ఏర్పరుస్తాయి. ఎన్ఈఈఆర్ఐ ప్రకారం.. దీపావళి తర్వాత వాయు నాణ్యత సూచి సాధారణ స్థాయికి తిరిగి రావడానికి కనీసం 48 గంటలు పడుతుంది.

## ఆల్‌టైమ్ రికార్డు సృష్టించిన యూపీఐ పేమెంట్స్.. అక్టోబర్‌లో ఎన్ని కోట్లంటే..!




దీపావళి పండుగసీజన్ కావడంతో డిజిటల్ చెల్లింపులు సరికొత్త శిఖరాలకు చేరుకున్నాయి. ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్‌లావాదేవీలు మునుపెన్నడూ లేనంతగా పెరిగి ఆల్-టైమ్ రికారు లను సృష్టిస్తున్నాయి. : దీపావళి పండుగ సీజన్ కావడంతో డిజిటల్ చెల్లింపులు సరికొత్త శిఖరాలకు చేరుకున్నాయి. ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్‌లావాదేవీలు మునుపెన్నడూ లేనంతగా పెరిగి ఆల్-టైమ్ రికారు లను సృష్టిస్తున్నాయి. దీపావళి కొనుగోళ్ల జోరుతో యూపీఐ చెల్లింపుల వ్యవస్థ సరికొత్త మైలురాళ్లను అధిగమించింది.నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%చీూజ×%) విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. అక్టోబర్ నెలలో యూపీఐ ద్వారా జరుగుతున్న సగటు రోజువారీ లావాదేవీల విలువ ఏకంగా రూ. 94 వేల కోట్లకు చేరింది. సెప్టెంబర్ నెలతో పోలిస్తే ఇది 13 శాతం అధికం. గత కొన్నేళ్లుగా జరుగుతున్న నెలవారీ యూపీఐ పేమెంట్లతో పోల్చి చూస్తే ఇది అత్యధిక వృద్ధి అని నిపుణులు చెబుతున్నారు.ఈ నెల ఇంకా వారం రోజులు మిగిలి ఉండగానే యూపీఐ తన జీవితకాలంలోనే అత్యుత్తమ నెలవారీ ప్రదర్శనను నమోదుచేసే దిశగా దూసుకెళ్తోంది. దీపావళి పండగతోపాటు ఇటీవల జీఎస్టీ రేట్లలో వచ్చిన మార్పులు ఇందుకు కారణంగా నిలుస్తున్నాయి. ఈ నెల 20న దీపావళి సందర్భంగా చెల్లింపులు భారీగా పెరిగాయి. పండగకు ముందు రోజు యూపీఐలో ఒక్కరోజే 74 కోట్ల లావాదేవీలు జరిగి ఆల్-టైమ్ రికార్డు సృష్టించాయి.ఈ నెలలో ఇప్పటివరకు సగటున రోజుకు 69.5 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. సెప్టెంబర్‌లోని 65.4 కోట్ల రికార్డును ఇప్పటికే అక్టోబర్ సగటు అధిగమించింది. సాధారణంగా నెల ఆరంభంలో జీతాలు, ఈఎంఐ చెల్లింపుల కారణంగా లావాదేవీలు ఎక్కువగా ఉండి, నెల మధ్యకు వచ్చేసరికి తగ్గుముఖం పడతాయి. కానీ ఈసారి పండగ ప్రభావంతో ఆ ధోరణి మారింది. ఈ నెల 20 నాటికే రోజువారీ లావాదేవీల విలువ ఆరుసార్లు లక్ష కోట్ల రూపాయల మార్కును దాటింది.సెప్టెంబర్‌లో ఈ ఘనత కేవలం మూడుసార్లే నమోదైంది. ఈ దూకుడు చూస్తుంటే ఈ నెలలో మొత్తం లావాదేవీల విలువ తొలిసారిగా రూ. 28 లక్షల కోట్లు దాటుతుందని, గత రికార్డయిన రూ.25 లక్షల కోట్ల మార్కును అధిగమిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశంలోని మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో దాదాపు 85 శాతం వాటా యూపీఐదే కావడం విశేషం అంటున్నారు.

# శాంతించిన బంగారం ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన

బంగారం ధరలు ఎట్టకేలకు శాంతించాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.2,400 తగ్గి రూ.1,32,400కి తగ్గింది. రూ.1,32,400కి దిగొచ్చిన విలువ ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన బంగారం ధరలు ఎట్టకేలకు శాంతించాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.2,400 తగ్గి రూ.1,32,400కి తగ్గింది. అంతకుముందు ఇది రూ.1,34,800గా ఉన్నది. ధంతేరస్ కావడంతో ఆభరణాల దుఖాణాల్లో కొనుగోళు దారుల సందడి నెలకొన్నప్పటికీ ధరలు తగ్గడం విశేషం. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు భారీగా తగ్గడం వల్లనే దేశీయంగా ధరలు దిగొచ్చాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర అంతే స్థాయిలో తగ్గి రూ.1,31,800గా నమోదైంది. గతేడాది ధంతేరస్ నుంచి ఈసారి ధంతేరస్ వరకు 24 క్యారెట్ బంగారం ధర రూ.51 వేలు లేదా 62.65 శాతం పెరిగింది. ఏడాది క్రితం రూ.81,400గా ఉన్న పదిగ్రాముల ధర ప్రస్తుతం రూ.1.31 లక్షల స్థాయికి ఎగబాకింది.వెండిది అదే బాటరికార్డు స్థాయిలో దూసుకుపోయిన వెండి కూడా భారీగా తగ్గింది. అధిక ధరల కారణంగా కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోవడంతో వెండి ఏకంగా రూ.7 వేలు దిగొచ్చింది. శుక్రవారం రూ.1.77 లక్షలుగా ఉన్న కిలో వెండి ప్రస్తుతం రూ.1.70 లక్షలకు దిగొచ్చింది. మరోవైపు, గడిచిన ఏడాదికాలంలో కిలో వెండి రూ.70,300 లేదా 70.51 శాతం ఎగబాకింది. కిందటి ఏడాది ధంతేరస్ రోజున రూ.99,700గా ఉన్నది.



# ‘నాగబంధం’ విడుదల ఎప్పుడంటే...!



అభిషేక్ నామా నాగబాంధం-ది సీక్రెట్ ట్రెజర్ అనే పాన్-ఇండియా పౌరాణిక సాహసం ప్రాజెక్ట్ ని ప్రకటించారు. విరాట్ కర్నా ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం పురాతన ఇతిహాసాలు మరియు ఆధ్యాత్మిక రహస్యాలలో పాతుకుపోయిన గ్రిప్పింగ్ ప్రయాణంలో ప్రేక్షకులను తీసుకుంటుంది. తాజాగా ఇప్పుడు లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, ఈ సినిమాని మార్చి 19న ఉగాది సందర్భంగా విడుదల చేయటానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. నభా నటేష్ మరియు ఈశ్వర్య మీనన్ ఈ సినిమాలో మహిళా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ, మరియు దీ.నా. అవినాష్ కీలక పాత్రలో నటిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్ సహకారంతో నిక్ స్టూడియో కింద కిషోర్ అన్నపు రెడ్డి ఈ చిత్రాన్ని గొప్ప స్థాయిలో నిర్మించారు. సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ, అభే సంగీతం, కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్, సంతోష్ కామిరెడ్డి ఎడిటింగ్. అశోక్ కుమార్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ మరియు మలయాళంలో ఏకకాలంలో విడుదలకు సిద్ధంగా ఉంది.



# ‘కే-ర్యాంప్’ బ్లాక్ బస్టర్ టూర్ వివరాలు

జైన్స్ నాని దర్శకత్వంలో టాలీవుడ్ యువ నటుడు కిరణ్ అబ్బావరం ప్రధాన పాత్రలో నటించిన ‘కె-ర్యాంప్’ అక్టోబర్ 18న గ్రాండ్ దీపావళి సందర్భంగా విడుదల అయ్యింది. ఈ సినిమా విడుదలైన అన్ని చోట్ల మిక్స్ రివ్యూస్ ని అందుకుంటుంది. తాజాగా ఇప్పుడు మూవీ మేకర్స్, ఈ రోమ్-కామ్ ఎంటర్టైనర్ యొక్క బ్లాక్ బస్టర్ టూర్ వివరాలని వెల్లడించారు. అక్టోబర్ 22న నెల్లూరు మరియు కడపలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ చిత్రంలో యుక్తి థారెజా మహిళా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో సాయి కుమార్, నరేష్ విజయకృష్ణ, కమ్నా జెత్మలానీ, మురళీధర్ గౌడ్, వెన్నెలా కిషోర్, సీత మరియు ఇతరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి సంగీతాన్ని చైతన్ భర్ద్వాజ్ స్వరపరిచారు. హస్యా సినిమాలు మరియు రుద్రాన్ష్ సెల్యులాయిడ్ కింద రాజేష్ దండా మరియు శివ బొమ్మక్కు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# సంక్రాంతికి వినోదాల విందు



తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న హీరో నవీన్ పొలిశెట్టి మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్ ‘అనగనగా ఒక రాజు’తో అలరించడానికి సిద్ధమవుతున్నారు.తాజాగా ఈ చిత్రం నుండి దీపావళి ప్రత్యేక ప్రోమో విడుదలైంది. నవ్వుల టపాసులను తలపిస్తున్న ఈ ప్రోమో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.2026 సంక్రాంతికి ప్రేక్షకులకు నవ్వులతో నిండిన అసలైన పండుగకు హామీ ఇచ్చేలా ఈ ప్రోమో ఉండటం విశేషం.రెండు నిమిషాల ఇరవై ఎనిమిది సెకన్ల నిడివితో రూపొందిన ఈ దీపావళి ప్రోమో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అతి కొద్దిమంది మాత్రమే నిమిషంలో ఇంతటి వినోదాన్ని పంచగలరు. అభిమానులు దీనిని ‘ఒక నవ్వుల అల్లరి’, ‘వినోదాల విందు’, ‘అసలైన పండుగ సినిమా’ అని పిలుస్తున్నారు.హాస్యం తాజాదనంతో ఉండి ప్రేక్షకులను మెప్పించే కథలను ఎంచుకోవడంలో నవీన్ మరోసారి తన నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు. ప్రేక్షకుల ఉత్సాహాన్ని మరింత పెంచుతూ.. ఈ భారీ అంచనాలున్న చిత్రం నుండి మొదటి గీతం త్వరలో విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన దీపావళి ప్రోమో ఆ అంచనాలను రెట్టింపు చేసి, అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లలో ఒకటిగా ఈ చిత్రాన్ని నిలిపింది.



# ‘ఆ సినిమాతో తీవ్ర నిరాశ.. అంగీకరించక తప్పదు’

అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం బైసన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది. విక్రమ్ తనయుడు ధ్రువ్ హీరోగా వస్తోన్న బైసన్ మూవీ తెలుగులోనూ రిలీజవుతోంది. ఇప్పటికే కోలీవుడ్‌లో విడుదలైన ఈ సినిమాకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ నేపథ్యంలోనే టాలీవుడ్ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం బైసన్ మూవీ ప్రమోషన్లతో బిజీగా ఉంది ముద్దుగుమ్మ. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన తన మూవీ పరదా గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తెలుగులో తాను నటించిన పరదా మూవీ బాక్సాఫీస్ రిజల్ట్ తనను తీవ్రంగా నిరాశపర్చిందని తెలిపింది. ఇలాంటి ఫలితం తాను ఊహించలేదని వెల్లడించింది. పరదా మూవీ రెస్పాన్స్ చూసి చాలా బాధపడ్డానని పేర్కొంది. ఈ ఏడాది తాను నటించిన ప్రాజెక్టులు ఆశించిన విజయాన్ని సాధించలేదన్నారు. ఈ విషయాన్ని అంగీకరించక తప్పడం లేదని వివరించింది. ఆగస్టులో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దారుణంగా విఫలమైన సంగతి తెలిసిందే. అనుపమ మాట్లాడుతూ..’మనం చేసే ప్రతి చిత్రానికి అది బాగానే వస్తుందని అనుకుంటాం. ప్రేక్షకులందరూ మన సినిమా ఇష్టపడతారని ఆశిస్తున్నాం. అది తప్పనిసరిగా బాక్సాఫీస్ వద్ద హిట్ కాకపోయినా.. నేను ప్రతి చిత్రంలో విభిన్న పాత్రలను పోషించడానికి ప్రయత్నిస్తున్నా. కిష్కింధపురి పాత్ర.. బైసన్ రోల్ ఒకటి కాదు. ఏదైనా నా సినిమా విజయం సాధించినప్పుడు.. మంచి సినిమాలు చేయడానికి.. స్క్రిప్ట్‌లను తెలివిగా ఎంచుకోవడానికి తోడ్పడుతుంది’ అని పంచుకుంది. కాగా.. రూ. 15 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన పరదా ప్రపంచవ్యాప్తంగా కేవలం రూ. 1.2 కోట్లు మాత్రమే వసూలు చేసింది. ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహించిన పరదా ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఆగస్టు 22న థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ అమెజాన్ ప్రైమ్‌లో అందుబాటులో ఉంది. బాక్సాఫీస్ వద్ద పెద్దగా రాణించలేని ఈ సినిమాకు..ఓటీటీలో అద్భుతమైన రెస్పాన్స్‌ను సొంతం చేసుకుంది. ఈ చిత్రంలో సంగీత, దర్శనా రాజేంద్రన్, రాగ్ మయూర్, రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీని విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువ నిర్మించారు. చాలా కాలంగా ఉన్న ఆచారంలో భాగంగా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి ఓ గ్రామానికి చెందిన యువతి కథగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు.



# లోక తెలుగులో తీస్తే డిజాస్టర్!

మలయాళంలో బాక్సాఫీస్ రికార్డులన్నీ కొల్లగొడుతూ రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సంచలనం రేపింది లోక-చాప్టర్ 1 సినిమా. ఇది లేడీ ఓరియెంటెడ్ మూవీ కావడం విశేషం. సౌత్ ఇండియాలో వచ్చిన ఫస్ట్ లేడీ ఓరియెంటెడ్ సూపర్ హీరో మూవీ ఇది. ఈ చిత్రాన్ని తెలుగులో కొత్త లోక-చాప్టర్ 1 పేరుతో రిలీజ్ చేసి మంచి ఫలితాన్నందుకున్నాడు ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ. ఐతే మలయాళం మూవీ కాబట్టి ఈ సినిమాను ఆదరించారు కానీ.. నేరుగా తెలుగులో తీసి రిలీజ్ చేసి ఉంటే అది డిజాస్టర్ అయ్యేది అంటున్నాడు నాగవంశీ. తన బేనర్ నుంచి రాబోతున్న కొత్త చిత్రం మాస్ జాతర ప్రమోషన్లలో భాగంగా నాగవంశీ.. హీరో రవితేజతో కలిసి ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ ఇంటర్వ్యూ చేసింది మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల దర్శకుడు కళ్యాణ్ శంకర్ కావడం విశేషం. ఈ ముగ్గురూ కలిసి తెలుగు ప్రేక్షకుల సినీ అభిరుచి గురించి.. సోషల్ మీడియాలో సినిమా చర్చలు పెట్టే వాళ్ల గురించి మాట్లాడారు. ఈ క్రమంలోనే నాగవంశీ.. లోక మూవీ గురించి మాట్లాడాడు. ఆ సినిమాను తెలుగులో తీస్తే లాజిక్కుల గురించి మాట్లాడి, ఇదేం సినిమా అని ఫ్లాప్ చేసేవాళ్లని అన్నాడు. మన ఆడియన్స్ ఎప్పుడు ఏ సినిమాను ఆదరిస్తారో చెప్పలేమని అతనన్నాడు. లిటిల్ హార్ట్స్ అనే సినిమాలో హీరో హీరోయిన్లు, దర్శకుడు ఎవరో తెలియదని.. అయినా దానికి ప్రిమియర్స్ వేస్తే అడ్వాన్స్ బుకింగ్స్ గట్టిగా జరిగాయని.. సినిమా ఎవ్వరూ ఊహించనంత పెద్ద హిట్ అయిందని నాగవంశీ అన్నాడు. సంక్రాంతి, దసరా, దీపావళి లాంటి పండుగలకు మాస్ సినిమాలు తీస్తే ఆహా ఓహో అంటారని.. మిగతా టైంలో మాస్ సినిమాలు వస్తే రొటీన్ అని ముద్ర వేసేస్తారని, నాగవంశీతో పాటు రవితేజ కూడా కామెంట్ చేశాడు. కరోనా తర్వాత ఓటీటీలో సినిమాలు చూసేవాళ్లు పెరిగిపోయారని.. వాళ్లు థియేటర్లకు వచ్చి సినిమాలు చూడరని.. కానీ మాస్ సినిమాల గురించి మాత్రం తేలిగ్గా కామెంట్ చేస్తారని రవితేజ అన్నాడు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332